జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 194 విశాఖపట్నం | బుధవారం 15 మార్చి 2023 | 8 పేజీలు | వెల : 5.00




## మీ పని తీరు గమనిస్తున్నా.. ఇకనైనా అలర్ట్ అవ్వండి
## మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి జగన్

అమరావతి: జులైలో మనం విశాఖ వెళ్తున్నాం.. ఇక ఆలోచించాల్సిన పనిలేదు.. ఇదే ఫైనల్.. అంటూ సీఎం జగన్ మంత్రివర్గ సమావేశంలో పేర్కొన్నారు. దీంతో 7స్థానాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలను గెలవాలంటూ సూచించారు. ఏం తేడా వచ్చినా.. మంత్రివర్గంలో మార్పు తప్పదంటూ సీఎం జగన్ మంత్రులను హెచ్చరించారు. మీ పని తీరు గమనిస్తున్నా.. ఇకనైనా అలర్ట్ అవ్వండి అంటూ మంత్రులకు పలు కీలక సూచనలు చేశారు. ఏడెంటికి ఏడు ఎమ్మెల్సీలు గెలవాల్సిందేనంటూ పేర్కొన్న జగన్.. పలు విషయాలపై మంత్రులకు క్లారిటీ కూడా ఇచ్చారు.. కాగా.. త్వరలో విశాఖ వెళ్తామని గతంలో ఢిల్లీలో సీఎం జగన్ అన్నారు.. విశాఖలో జరిగిన ఇన్వెస్ట్ మెంట్ సమ్మిట్లోనూ విశాఖే రాజధాని అంటూ జగన్ పేర్కొన్నారు. ఈ తరుణంలో విశాఖకు తరలివెళ్లే నెలను కూడా సీఎం జగన్ ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. కాగా.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం ఉదయం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. 45 అజెండా అంశాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించగా, అసెంబ్లీలో ప్రవేశపెట్టే 15 బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త ఇండస్ట్రియల్ పాలసీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2023-27 పారిశ్రామిక విధానానికి సైతం కేబినెట్ ఆమోద ముద్ర వేసింది.

### ఈనెల 24వ తేదీ వరకు
## బడ్జెట్ సమావేశాలు..




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో బడ్జెట్ సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి.. తొలి రోజు అసెంబ్లీ ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించిన తర్వాత సభ వాయిదా పడింది.. ఇక, అసెంబ్లీ వాయిదా పడిన తర్వాత.. శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆధ్వర్యంలో బీఏసీ సమావేశం నిర్వహించారు.. మొత్తంగా 9 రోజులపాటు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని బీఏసీ నిర్ణయించింది. అంటే ఈ నెల 24వ తేదీ వరకు బడ్జెట్ సమావేశాలు కొనసాగించనున్నారు. ఇక, ఈ నెల 16వ తేదీన అంటే గురువారం రోజు అసెంబ్లీలో ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ ను ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రవేశపెట్టనున్నారు.

**ఉగాదిన అసెంబ్లీకి సెలవు...**

ఈ నెల 19వ తేదీన ఆదివారం కావడంతో, ఉగాది సందర్భంగా ఈ నెల 22వ తేదీన అసెంబ్లీకి సెలవు ప్రకటించారు.. స్పీకర్ అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్, మంత్రులు బుగ్గన, పెద్దిరెడ్డి, జోగి రమేష్, ప్రసాద్ రాజు, శ్రీకాంత్ రెడ్డి, టిడిపి నుంచి అచ్చెన్నాయుడు హాజరయ్యారు.. ఈ సమావేశాల్లో 20 అంశాలపై చర్చించాలని అడిగినట్టు అచ్చెన్నాయుడు తెలిపారు. ఇక, గవర్నర్ ప్రసంగాన్ని మధ్యలోనే తెలుగుదేశం పార్టీ సభ్యులు వాకౌట్ చేసిన విషయం విదితమే.. ప్రసంగంలోని అన్ని అబద్ధాలు చెబుతున్నారంటూ నిరసన వ్యక్తం చేసిన టిడిపి.. ముఖ్యంగా ప్రాజెక్టుల అంశంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ అబద్ధాలు వినలేమంటూ అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు.



## ఇమ్రాన్ ఖాన్ అరెస్ట్

పాకిస్థాన్ : పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ను పోలీస్నులు అరెస్ట్ చేశారు. తోషాఖానా కేసులో ఇస్లామాబాద్ పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై దేశవ్యాప్తంగా వివిధ కోర్టుల్లో దాదాపు 80 కేసులు ఉన్నాయి. జమాన్ పార్క్‌లోని ఇమ్రాన్ ఖాన్ నివాసం వద్ద పెద్ద సంఖ్యలో పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) కార్యకర్తలు గుమిగూడారు. ఇమ్రాన్ ను అరెస్ట్ చేయొద్దంటూ నిరసనలు తెలిపారు. తోష్‌ఖానా అంటే ఖజానా అని అర్థం. ఇది పాకిస్థాన్ ప్రభుత్వ శాఖ కేబినెట్ డివిజన్ పర్యవేక్షణలో ఇది పని చేస్తోంది. రాజకీయ నేతలకు, అధికారులకు వచ్చే బహుమతులను ఇందులో ఉంచుతారు. అయితే బహుమతుల విలువ రూ. .30,000 కన్నా తక్కువగా ఉంటే, పాకిస్థాన్ అధ్యక్షుడు లేదా ప్రధానమంత్రి దానిని తన వద్ద ఉంచుకోవచ్చు. అంతకంటే ఎక్కువ ఖరీదు అయితే చట్టం ప్రకారం తోష్‌ఖానాలో ఉంచాలి. ఇమ్రాన్ ఖాన్ పీఎంగా ఉన్న టైమ్ లో ఖరీదైన బహుమతులను తోష్‌ఖానాకు అప్పగించలేదని, తన వద్ద ఉంచుకున్నారని ఆరోపణలు నమోదయ్యాయి.

## వారాహిలో బందరుకు జనసేనానీ..



మచిలీపట్నం: వారాహి కదిలింది. వడివడిగా మచిలీపట్నం వైపు సాగింది! ఆటోనగర్ నుంచి ర్యాలీగా బయల్దేరారు పవన్ కల్యాణ్. భారీగా తరలివెళ్లిన అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేసుకుంటూ ముందుకు కదిలారు. ఆటోనగర్, తాడిగడప జంక్షన్, పోరంకి, పెనమలూరు, పామర్రు - గుడివాడ సెంటర్, గూడూరు మీదుగా మచిలీపట్నం సభాప్రాంగణానికి చేరుకున్నారు పవన్. మొదట ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతు కుటుంబాలను పరామర్శించి వారికి లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు. అయితే ఎలాంటి ర్యాలీలకు అనుమతి లేదని పోలీసులు ముందే చెప్పారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ 30 అమల్లో ఉందని జాషువా స్పష్టం చేశారు. విజయవాడ- మచిలీపట్టణం జాతీయ రహదారిపై ర్యాలీలు, ప్రదర్శనలకు అనుమతి లేదన్నారు. కానీ పవన్ మాత్రం భారీ ర్యాలీగా వెళ్లారు. జనసేన పదో ఆవిర్భావ సభకు భారీ ఏర్పాట్లు చేశారు. అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు పుణ్యవేదికగా నామకరణం చేశారు. బందరు శివారులోని 35 ఎకరాల్లో సభ జరిగింది. 65 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు.. ఎల్ఈడి స్క్రీన్స్‌తో 10 గ్యాలరీలు పెట్టారు.

## మోదీజీ..! ప్లీజ్..!.. ఆస్కార్ క్రెడిట్
## మీ ఖాతాలో వేసుకోకండి: ఖర్గే




న్యూఢిల్లీ: భారతదేశానికి రెండు ఆస్కార్ అవార్డులు రావడంతో యవద్దేశం ఓవైపు సంబరాలు చేసుకుంటుండగా..మరోవైపు రాజ్యసభలోనూ అహ్లాదకర వాతావరణం చోటుచేసుకుంది. ఆస్కార్ విజేతలకు కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే అభినందలు తెలియజేస్తూనే, మోదీ సర్కార్‌కు నవ్వుతూ చురకలంటించారు. దీంతో రాజ్యసభలో నవ్వులు విరిసాయి.'ఆర్ఆర్ఆర్', 'ది ఎలిఫెంట్ విస్పర్స్' డాక్యుమెంటరీకి ఆస్కార్ అవార్డులు రావడాన్ని మల్లికార్జున్ ఖర్గే ప్రస్తావిస్తూ, ప్రపంచానికి ఇండియా కంట్రిబ్యూషన్ ఇదని, అయితే రెండు ఆస్కార్‌ల విజయాన్ని తమ ఖతాలో వేసుకోవద్దని మోదీకి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. "అవార్డు విజేతలకు నా అభినందనలు తెలియజేస్తున్నారు. మనం గర్వించే విషయం ఇది. అయితే ఆ క్రెడిట్‌ను తమ ఖాతాలోకి వేసుకోవద్దని అధికార పార్టీకి మేము విజ్ఞప్తి చేస్తున్నాం. మేమే దర్శకత్వం వహించాం, మేమే రచన చేశాం, మోదీ దర్శకత్వం వహించారని మాత్రం చెప్పొద్దు. ఇదొక్కడే నా విజ్ఞప్తి" అని ఖర్గే అన్నారు. ఖర్గే తన ప్రకటన కొనసాగిస్తూ.. "ముఖ్యంగా 'నాటు నాటు" పాటకు, 'ది ఎలిఫెంట్ విస్పర్స్'కు అవార్డులు రావడం, రెండు సినిమాలు దక్షిణాది నుంచి వచ్చినవి కావడం ఇదే ప్రథమం. ఇది మనందరికి గర్వకారణం. దీనిపై అధికార పార్టీ ఏమి మాట్లాడినా మేము స్వాగతిస్తాం. కానీ, దయచేసి మేమే దర్శకత్వం చేశాం, పాట రాసింది మేమే, మోదీ డైరక్షన్ చేశారంటూ ఆ క్రెడిట్ మీ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేయకండి. అవార్డు క్రెడిట్ దేశానికి చెందుతుంది" అని అన్నారు. ఖర్గే వ్యాఖ్యలతో సభాధ్యక్షుడి స్థానంలో ఉన్న ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ సహా అధికార పార్టీ ఎంపీలు పెద్దపెట్టున నవ్వుకోవడం కనిపించింది.

## ఆర్ఆర్ఆర్‌పై రాజ్యసభలో ప్రశంసలు




న్యూఢిల్లీ: ఆర్ఆర్ఆర్, ది ఎలిఫెంట్ విస్పరర్స్ కు ఆస్కార్ రావడంతో రాజ్యసభలో కేంద్రమంత్రులు, సభ్యులు అభినందనలు తెలిపారు. కేంద్రమంత్రులు ప్రహ్లాద్ జోషి, అనురాగ్ ఠాకూర్, రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్, ఎంపీ కేశవరావు, బీహార్ ఎంపీ మనోజ్ కుమార్, ఉత్తర ప్రదేశ్ ఎంపీ సీమ ద్వివేది ఆస్కార్ విన్నర్స్ పై ప్రశంసలు కురిపించారు. ఈ విజయాలు భారతీయ కళాకారుల క్రియేటివిటీ, డెడికేషన్ కు ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు లభించాయన్నారు. బెస్ట్ వరిజనల్ సాంగ్ కేటగిరిలో ఆర్ఆర్ఆర్ లోని నాటు నాటు సాంగ్ కు ఆస్కార్ రావడం గర్వించదగ్గ విషయం అన్నారు. రెండు క్యాటగిరిలో భారత్ కు ఆస్కార్ రావడం సంతోషకరమన్నారు. ఆర్ఆర్ఆర్ లోని నాటు నాటుకు ఆస్కార్ రావడం ఒక్క తెలుగువాడిగా గర్వంగా ఉందన్నారు రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్, కే కేశవరావు. మూవీ టీంను సత్కరించాలని కోరారు. ఆర్ఆర్ఆర్ టీం ఎన్టీఆర్, రామ్ చరణ్, డైరెక్టర్ రాజమౌళి, చంద్రబోస్, కీరవాణిలకు అభినందనలు తెలిపారు.



# నవోదయం కార్యక్రమానికి జిల్లా ప్రజల నుంచి విశేష స్పందన

నరసరావుపేట .మార్చి 14 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా లో నవోదయం కార్యక్రమానికి జిల్లా ప్రజల నుంచి విశేష స్పందన వస్తుంది. జిల్లా కలెక్టర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈకార్యక్రమానికి చర్యలు తీసుకున్నారు. జిల్లాకు చెందిన పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో భాగ స్వామ్యమై సమన్వయము తో పని చేస్తూ, జిల్లాలో పేద ప్రజలకు విద్య,ఉపాధి,ఉద్యోగ,వ్యాపార అవకాశాలు పొందేందుకు కృషి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని వర్గాల ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. ప్రతీ నెల 14 తేది వచ్చిందంటే చాలు వెనుకబడ్డ పల్నాడు జిల్లా ప్రజలు పండుగ లాంటి నవోదయం కార్యక్రమం కోసం ఆశతో ఎదరు చూస్తూ ఉంటారు. ఇంత గొప్ప కార్యక్రమం మిగతా జిల్లలో ఎక్కడా కనిపించదంటే



అతిశయోక్తి కాదు. పల్నాడు కలెక్టరేట్ లో మార్చి 14 మంగళవారం పల్నాడు జిల్లా ప్రజల ప్రగతి కోసం నవోదయం కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. జిల్లాకు చెందిన విద్య, ఉపాధి, ఉద్యోగ, వ్యాపార అభివృద్ధికి చెందిన శాఖల అధికారులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజలంతా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ పరిస్థితులను సంబంధిత అధికారులకు వివరించి జీవన ప్రగతికి తగిన సహకారం అందించాలని విన్నవించి, వారి దరఖాస్తులను సమర్పించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యార్థులు, యువత, మహిళలు, పెద్దలు వారికి అవసరమైన విద్య, ఉపాధి, ఉద్యోగ, వ్యాపార అవకాశాలు కల్పించాలని సంబంధిత అధికారులకు దరఖాస్తులు అందించారు.ఆయా శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. వాటిని సచివాలయ అధికారులు సిబ్బంది సహకారంతో ఆన్ లైన్ లో నమోదు చేసి సంబంధిత శాఖల అధికారులకు పంపి నిశితంగా పరిశీలన జరిపి అర్హత కలిగిన వారందరికీ వారు దరఖాస్తు చేసుకున్న అంశాలకు సంబంధించిన విషయాలపై విచారించి, జిల్లా ప్రజల ప్రగతికి తగిన సహకారం అందించే కార్యక్రమానికి చర్యలు తీసుకుంటామని భరోసా కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా 365 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వచ్చిన దరఖాస్తుల్లో ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చినవే ఎక్కువగా ఉన్నాయని, గ్రామీణ ప్రాంత ప్రజల జీవన విధానంలో మార్పులు తీసుకు వచ్చేందుకు కృషి చెయ్యాలని, పట్టణ ప్రాంత ప్రజలు కూడా తమకు ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ వారికి కూడా పెద్ద ఎత్తున సమాన అవకాశాలను కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ సహకారంతో పాటుగా పలు కంపినీలు, విద్యా, వ్యాపార, బ్యాంకులు వంటి సంస్థలు పేద ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ అభినందించారు. నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు పోతే జిల్లా ప్రగతిని ప్రతీ ఒక్కరూ ప్రోత్సహించినట్లే అవుతోందని జిల్లా కలెక్టర్ వ్యాఖానించారు. ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ఇద్దరికీ సెక్యూరిటి ఉద్యోగాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. నవోదయం కార్యక్రమానికి తరలి వచ్చిన వారికి కలెక్టరేట్ లో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ శాఖ అధికారి వినాయకం, ఆయా శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# రజక మండల చైతన్య సంస్థ సమావేశం




గోకవరం ప్రజాపాలన మార్చ్ 14:మండల కేంద్రమైన గోకవరం లో రజిక కమ్యూనిటీ హాల్ వద్ద మంగళవారం మండల ప్రధాన కార్యదర్శి భీమవరపు వెంకన్న అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంటి వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నరు 14 పంచాయితీల రజిక ప్రెసిడెంట్లు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు 14 పంచాయతీలలో రజకులకు గత ప్రభుత్వం కమ్యూనిటీ హాలుకు స్థలాలు కేటాయించారు ఆ స్థలంలో కమ్యూనిటీ హాల్లో సంబంధించి బేస్మెంట్ ల వరకు ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు నిధులతో స్లాపులు వేయడం జరిగింది మిగతా బిల్డింగ్ పని ఆగిపోయింది స్థానిక ఎమ్మెల్యే నిధులు తో నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఎమ్మెల్యే చంటిబాబుని కోరడం జరిగింది రజక సంఘం వారు డొనేషన్లు వేసుకుని సమావేశం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల రజక చైర్మన్ తాడి కృపారావు కోనేటి నాగరాజు తెల్ల రామారావు ర్యాలీ రాంబాబు భీమవరం రాఘవ టేకు వీరబాబు అంగరపు లక్ష్మణరావు రాముల త్రిమూర్తులు రజిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వృక్షో రక్షతి రక్షితః

## చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ






అన్నమయ్య జిల్లా :(ప్రజాపాలన ప్రతినిధి) భగభగ మండే ఎండలు కంప చెట్టు నీడ దొరికినా చాలు స్వామి అంటూ కాసేపు నిలబడి సేద తీర్చుకుందాం అనిపిస్తుంది ఈ సందర్భంగా సంస్థ సామాజిక కార్యకర్తలు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ మరియు పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో గ్రీన్ చిట్వేల్ అనే నినాదంతో మన రాబోవు తరాలకు అందమైన ప్రకృతిని కానుకగా ఇవ్వాలనే ఆకాంక్షతో చిట్వేలి ప్రధాన రహదారి వెంబడి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి సంరక్షిస్తూ వస్తున్న చెట్లను మరియు బ్రిటిష్ నాటి కాలంలో నాటిన మహా వృక్షాల సైతం నరికి వేయడం , కొన్ని చోట్ల అయితే మొక్కల సంరక్షణ వలయాల సైతం సమాచారం ఇవ్వకుండా తీసుకెళ్లి పోవడం చాలా బాధాకరం ప్రభుత్వ అధికారులు పరిసరాలు పరిశీలించకుండానే ఎలా అనుమతి ఇస్తున్నారు ఆశ్చర్యకరంగా ఉంది కొన్ని రకాల వృక్షాలు ప్రకృతికి హాని తల పెడతాయి నరికి వేయండి అంటూ వస్తున్న అపోహలు నమ్మి నరికేస్తున్నారు కిరణజన్య సంయోగ క్రియ జరిపి ఆకుపచ్చగా ఉన్న వృక్షాలు ఆక్సిజన్ ని ఇస్తాయి గాని హాని ఎక్కడైనా తలపెడతాయా అన్న విషయం మనం ఆలోచన చేయాలి నూతన భవనాలు మరియు విద్యాలయాలు కట్టే చోట వెంచర్లు వేసే చోట ఉద్యానవనాలలో ప్రార్థనా మందిరాల ప్రాంగణాలలో మరియు పెద్ద పెద్ద పట్టణాలలో రోడ్డు మధ్యలో అందంగా వేపుగా మరియు త్వరితగతిన పెరుగుతాయని ధర ఎక్కువ అయినా ఖరీదు చేసి కోనో కార్పస్ మొక్కలు నాటారు వీటి కారణంగా ఇతర మొక్కల వ్యాపారం తగ్గిపోతుందని చేసిన పుకార్లు కూడా అయి ఉండొచ్చు కదా అని హార్టికల్చర్ కు సంబంధించిన అధికారులు వాపోతున్నారు !! మిత్రులారా దయచేసి ఆలోచించండి చెట్లను నరకడం చాలా సులువు పెంచడం కష్టం చెట్లు ప్రగతికి మెట్లు అవి కార్బన్డయాక్సైడ్ తీసుకుని మనకు స్వచ్ఛమైన ఆక్సిజన్ ని అందిస్తాయి, అంతేకానీ హాని తలపెట్టవు ఓజోన్ పొర నుండి సంరక్షించి మనకు వర్షాలను ఇస్తాయి రాబోవు ఈ మండు వేసవిలో భానుడి తాకిడి నుండి పక్షులను మరియు మౌనవాళిని సంరక్షించుకుందాం అని విచారం వ్యక్తం చేస్తూ అందరినీ విన్నవించుకుంటున్నారు %జనూ% సామాజిక కార్యకర్తలు గాల శివారెడ్డి ఇంతియాజ్ అహ్మద్ ,కందుల నరసింహనాయుడు, అంబరపు రాము ,మరియు మాదినేని నాగరాజ, తదితరులు పాల్గొన్నారు.

# నవధాన్యాల సాగు నెలతల్లికి బాగు :ఏవో శ్రీకర్





అన్నమయ్య జిల్లా :(ప్రజాపాలన ప్రతినిధి)చిట్వేలి మండల కేంద్రంలోని తిమ్మపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ ఏపీ సీఎన్ ఎఫ్ మాస్టర్ ట్రైనర్ చిన్న రెడ్డెన్న ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులతో కలసి రైతు రమణయ్య నిమ్మ పంటలో విత్తన గుళికలు చేసి 22 రకాల నవధాన్యలు కూరగాయలు ఆకుకూరలు గడ్డజాతి విత్తనాలు విత్తుకోవడం జరిగిందిఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీకర్ మాట్లాడుతూ రైతులకు అవగాహన పెరుగుతుంది నవధాన్యాల వేయడం ద్వారా భూసారం పెరుగుతుంది మరియు పంట దిగుబడి బాగా వస్తుంది జీవ వైవిద్యము పెరుగు తుంది అని తెలిపారు ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతి పాటించాలని వారు తెలిపారు ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ చిన్న రెడ్డెన్న మాట్లాడుతూ ప్రతీ రైతు మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రకృతి వ్యవసాయం చేసి పంట వేసేముందు విత్తనాలును విత్తన గుళికలు చేసి విత్తుకోవాలన్నారు పిఎండిఎస్ ద్వారా భూసారం పెరిగి సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది పంట దిగుబడి బాగా వస్తుందన్నారు ఈ కార్యక్రమంలో రైతులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నులి పురుగుల నివారణతో ఆరోగ్యం..: చిట్టమూరు వైద్యాధికారిణి భానుప్రియ

చిట్టమూరు,(ప్రజాపాలన ప్రతినిధి) నులి పురుగుల నివారణతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని తిరుపతి జిల్లా చిట్టమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి భానుప్రియ అన్నారు. చిట్టమూరు, అరవపాళెం ఉన్నత పాఠశాలల్లో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థుల చేత ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి భానుప్రియ మాట్లాడుతూ.. నులిపురుగుల వల్ల ప్రబలే వ్యాధుల గురించి విద్యార్థులకు వివరించారు. నులిపురుగులు సన్నని దారంలాగా పేగులకు అంటిపెట్టుకుని రక్తాన్ని పీలుస్తుంటాయని తెలిపారు. కలుషిత ఆహారం తినడం వల్ల మూడు రకాలైన నులిపురుగులు కడుపులో చేరే అవకాశముందన్నారు. నులి పురుగులతో ఎదుగుదల మందగిస్తుందని, ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పకుండా విద్యార్థి దశ నుంచే డాక్టర్లు సూచించిన మేరకు మందులను వాడాలన్నారు. ఈ మాత్రల వల్ల అనేమియా (కడుపునొప్పి), రక్తహీనత, బుద్ధిమాంద్యం, సోమరితనం, తదితర వ్యాధుల నివారణ అరికడుతుందని తెలిపారు. నులి పురుగులు ఉండడం వల్ల పిల్లలు తీసుకున్న ఆహారం అవి తీసుకుని పిల్లల్లో రక్త హీనత ఏర్పరుస్తాయని వివరించారు. పౌష్టికాహార లోపం, చర్మవ్యాధులు వంటివి సంక్రమిస్తాయని అన్నారు. నులిపురుగు మందు మింగడం ద్వారా తద్వారా ఆరోగ్యకర జీవితాన్ని పొందుతారని తెలిపారు. భోజనానికి ముందు తర్వాత, మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. చేతివేళ్లకు గోర్లు పెంచుకోవద్దన్నారు. అపోహలు విడనాడి నులిపురుగుల మాత్రలు మింగి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. అనంతరం పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

# తిరువూరు నియోజకవర్గ సమస్యలు పరిష్కరించరూ..

## ముఖ్యమంత్రికి సి.పి.ఏం పార్టీ విన్నపం



ప్రజాపాలన, విస్సన్న పేట ప్రతినిధి : తిరువూరు నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. విస్సన్నపేట స్థానిక సుందరయ్య భవనంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం విస్సన్నపేట మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ఈనెల 18న ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న విద్యా దీవెన కార్యక్రమానికి వస్తున్న సందర్భంగా ప్రధానమైన ఏ. కొండూరు కిడ్నీ సమస్య ,వినగడప కట్లేరు వంతెన సమస్య తిరువూరు నియోజకవర్గంలో జగనన్న ఇళ్ల పట్టాలు తప్ప ఒక్క ఇంటి కూడా శంకుస్థాపన చేయలేదని రెండు వేల మంది పైగా లబ్ధిదారులు ఉన్నారని తిరువూరు టౌన్ లో టీడో 1536 లబ్ధిదారులు ఇల్లు నిర్మాణం జరిగి ఉన్న ఇంతవరకు ఇవ్వలేదని వెంటనే పంపిణీ చేయాలన్నారు అలాగే అర్హులైన విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు చింతలపూడి ఎత్తిపోతల పథకం ఉన్న ప్రారంభించే రైతులను ఆదుకోవాలని అన్నారు నూతిపాడు ఎత్తిపోతల పథకం రిపేర్ చేసి రైతులని సాగర్ జలాలు అందే విధంగా చూడాలన్నారు తెల్ల దేవరపల్లి పైలెట్ ప్రాజెక్టు పన్నెండు కోట్ల తో నిర్మాణం జరిగి ఉన్నదన్నారు వాటి ద్వారా కృష్ణా జలాలు శుద్ధిచేసి ప్రజలకు తాగునీరు ఇవ్వాలన్నారు అటవీ భూమి ప్రభుత్వ భూమిలో సాగులో ఉన్న పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలని మామిడి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మామిడి పరిశ్రమని ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ,విస్సన్నపేటకు డ్రైనేజీ బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని తిరు.వూరు నియోజవర్గం లో కోతులు సమస్య వలన రైతులు ప్రజలుచాలా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దానికి పరిష్కారం మార్గం చూడాలని కోరారు నియోజకవర్గస్థాయిలో స్మశాన వాటిక లేని గ్రామాలకు స్థలం కేటాయించాలని పంచాయతీలకు సక్రమంగా నిధులు విడుదల చేయాలని, చేసిన పనులకు వెంటనే బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు పై సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రజాప్రతితులకు కృషి చేయాలని లేనియెడల సిపిఎం పార్టీ తరఫున వినతిపత్రం సమర్పించడానికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల జ్ఞాన రత్నం మండల కమిటీ సభ్యులు వినుకొండ రంగారాని పులిబల్ల ఏడుకొండలు నక్క చిట్టిబాబు సునీల్ హర్ష తదితరులు పాల్గొన్నారు.

# వితంతు మహిళ వెంకటరమణ పై అగ్రవర్ణాలు దాడి చేస్తే ఘటన పై రాష్ట్ర మహిళా కమీషన్ స్పందించకపోవడం సిగ్గు చేటు

## బాధితురాలిని పరామర్శించి ధైర్యం చెప్పిన డా.చదలవాడ



పల్నాడు జిల్లా నరసరావుపేట మార్చి 14 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట మండలం లింగంగుంట్ల కాలనీలో నివాసముంటున్న వితంతు మహిళ మదరాజు వెంకట రమణ,ఆమె కుమారుడు బాలాజీ పై మధిర సతీష్ రెడ్డి కుటుంబం దాడి చేసి గాయపరిచారు. గాయపడిన వెంకటరమణ, బాలాజీలను నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా చదలవాడ అరవింద బాబు వెంకట రమణ,బాలాజీలను ఆసుపత్రిలో పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం డా.చదలవాడ మాట్లాడుతూ... మానవుడు అంతరిక్షాన్ని సైతం చుట్టి వస్తున్నా ఇంకా సమాజంలో కొందరు అజ్ఞాన అంధకారంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వితంతు మహిళ మదరాజు వెంకటరమణను ఆసభ్య పదజాలంతో దూషించి దాడి చేసి గాయపరిచిన మధిర సతీష్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తెలిపారు. ఆదివారం ఘటన జరిగితే ఇంత వరకు ఘటన పై రాష్ట్ర మహిళా కమీషన్ స్పందించకపోవడం సిగ్గు చేటని తక్షణమే ఘటన పై రాష్ట్ర మహిళా కమీషన్ స్పందించి వెంకట రమణ పై దాడి చేసిన మధిర సతీష్ ను అరెస్ట్ చేసి శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని లేని పక్షంలో బాధిత కుటుంబానికి పూర్తి స్థాయిలో అండగా ఉండి న్యాయం జరిగేంతవరకు పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొర్నెపాటి సంజీవరావు, తిరుమలకొండ నరసింహారావు,మాబు,పుచ్చకాయల బసవేశ్వర రావు, చల్లగుండ్ల హరికృష్ణ, ముచ్చు వీరయ్య, మల్లిఖార్జున మరియు అమరావతి రజక ఐక్యవేదిక నాయకులు ఉదయగిరి వెంకట స్వామి,నడికోట సత్యం,దమ్మాటి వెంకట కోటేశ్వర రావు, మిరంపల్లి శ్రీనివాసరావు,మారెళ్ళ కొండలు టీడీపీ లీగల్ సెల్ సభ్యులు గుండాల సురేష్,చక్రపాణి ఉన్నారు.

# సంక్షేమం పేరుతో రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభం సృష్టిస్తుంది

పల్నాడు జిల్లా నరసరావుపేట మార్చి 14. (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్రంలో సంక్షేమం పేరుతో జగన్ రెడ్డి ప్రభుత్వం ఆర్థిక సంక్షోభాన్ని సృష్టిస్తుందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా??చదలవాడ అరవింద బాబు మండిపడ్డారు. నరసరావుపేట పట్టణంలోని స్థానిక 34వ వార్డ్ బీసీ కాలనీ నందు “ఇదేం కర్మ మన రాష్ట్రానికి” కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా??చదలవాడ మాట్లాడుతూ....వైసీపీ అధికారంలోకి వచ్చాక నిత్యవసర వస్తుల ధరలు నిత్యం పెంచుతూ..ప్రజల నడ్డి విరుస్తున్నారని దుయ్యబట్టారు. సంక్షేమ పథకాలు ఇచ్చామని గొప్పగా చెప్పుకునే వైసీపీ నాయకులు రాష్ట్ర అభివృద్ధి గురించి పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. సంక్షేమ పథకాల పేరుతో డబ్బులు పంచి ధరల పెంపు పేరుతో వసూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు ట్యాబ్ లు,హాస్పిటల్ కు అంబులెన్స్ ల కొనుగోలుల ముసుగులో వైసిపి నాయకులకు ప్రజాధనాన్ని దోచి పెట్టారన్నారు. చంద్రబాబు నాయుడు ఐటీ విప్లవంతో రైతు బిడ్డలను ఐటి నిపుణులు చేస్తే జగన్ రెడ్డి ప్రభుత్వం లూటి విప్లవంతో ప్రజాధనాన్ని




దోచుకొని రైతుల, యువకుల ఆత్మహత్యలకు కారణమైందన్నారు. ప్రజాధనాన్ని దోచుకొని దాచుకున్న వైసీపీ నాయకులు 2024 ఎన్నికల్లో ఓడించి వైసీపీ నాయకులను రాష్ట్రం దాటించాలని ప్రజలను డా.చదలవాడ కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిరుమలశెట్టి రమేష్,జాన్ సైదా,బుసైదా,మల్లి,రాము,మస్తాన్ వలి,శేఖర్,జాన్ సైదా,అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అవమానించాడని భర్త పై భార్య ఫిర్యాదు



నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి:తన ఆత్మాభిమానానికి, గౌరవానికి భంగం కలిగిసస్తూ ప్రవర్తించాడంటూ ఓ భర్తపై భార్య ఫిర్యాదు చేసిన ఘటన నూజివీడు నియోజకవర్గం పరిధిలోని ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కంచర్ల గాయత్రి, ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామానికి చెందిన కంచర్ల రమణయ్య అనే వ్యక్తితో 13 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. ఫలితంగా ఇద్దరు మగ పిల్లలకు జన్మనిచ్చారు.నిత్యం మానసికంగా వేదిస్తుండడం తో 5 ఏళ్ల క్రితం భర్త నుండి విడిపోయి తల్లి దండ్రుల వద్ద జీవిస్తున్నట్లు బాధితురాలు గాయత్రి పేర్కొంది.విజయవాడ కోర్ట్ లో ఇప్పటికీ కేస్ నడుస్తోందని తెలిపింది.బీరువాలు కంపెనీలో పని చేసుకుంటూ జీవిస్తున్న తనను అవమానకరంగా మాట్లాడుతూ దూషించి,భర్త రమణయ్య బెదిరించినట్లు ఆవేదన వ్యక్తం చేసింది.తాను పని చేసే చోటుకు వచ్చి ఈ నెల 13 వ తేదీన బెదిరించినట్లు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్సై నంబూరి చంటి బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని జాయింట్ డైరెక్టర్ రమేష్ ఆకస్మిక తనిఖీ



గోకవరం ప్రజా పాలన మార్చి 14: మండల కేంద్రమైన గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిని తూర్పుగోదావరి జిల్లా కాయకల్ప కార్యక్రమంనకు ,స్టేట్ టి.బి.జాయింట్ డైరెక్టర్ డా.రమేష్ గోకవరం పరిశీలించారు.ఈ సందర్భంగా సి.హెచ్.సీలో అందుతున్న వైద్య సేవలు, రికార్డులు తనిఖీ చేశారు. ప్రజలకు అన్నివిధాల వైద్య సేవలు అందించాలన్నారు.లాబ్ ఆపరేషన్ రూమ్స్ ఓ.పి.పరిశీలించారు. అనంతరం ప్రధానమంత్రి నిక్షయ మిత్ర కార్యక్రమంలో భాగంగా గంగిశెట్టి బాల కోటేశ్వరరావు ద్వారా ఇద్దరకు న్యూట్రీషన్ కిట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా అడిషనల్ డి.ఎమ్.అండ్.హెచ్.ఓ జిల్లా లెప్రసీ,క్షయ ఎయిడ్స్ నివారణ .డా.ఎం.వసుందర, డా.వనజాకుమారి,డా.ప్రదీప్ సుందర్, వైద్య సిబ్బంది సభ్యులు పాల్గొన్నారు.

## టాప్ 50 కాలుష్య నగరాల్లో 37 భారత్‌లోనే .. !



న్యూఢిల్లీ : భారత్ కాలుష్యానికి నిలయంగా నిలిచినట్లు ఓ నివేదిక స్పష్టం చేసింది. టాప్ 50 నగరాల్లో 37 నగరాలు భారత్‌లోనే ఉన్నట్లు స్పష్టం చేసింది. మరోవైపు గతేడాది భారత్ ప్రపంచంలోనే అత్యధిక కాలుష్య దేశాల్లో ఎనిమిదవదిగా నిలిచింది. 2021లో ఈ సూచిలో భారత్ ఐదవ స్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. ప్రపంచంలోని 50 అత్యంత కాలుష్య నగరాల్లో 39 భారత్‌లోనే ఉన్నట్లు స్పష్టం చేసింది. స్విస్‌కి చెందిన సంస్థ ఐక్యూఎయిర్ 'వరల్డ్ ఎయిర్ క్వాలిటీ' పేరుతో ఈ జాబితాను మంగళవారం విడుదల చేసింది. 131 దేశాల నుండి 30,000 కి పైగా ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల మానిటర్‌ల నుండి ఈ సమాచారాన్ని సేకరించింది. ఆరోగ్య నిపుణులు, శాస్త్రవేత్తలు సూచించిన పిఎం 2.5 స్థాయిపై ఆధారపడి ఈ నివేదికను రూపొందించింది. 7,300 కంటే ఎక్కువ నగరాలను కలిగి ఉన్న ఈ జాబితాలో భారత్‌లోని పలు నగరాలు అగ్రస్థానంలో ఉన్నాయి. 2017 నుండి ఇప్పటివరకు 2,200కు పైగా నగరాలు తక్కువ ర్యాంకులను సాధించినట్లు నివేదిక స్పష్టం చేసింది. ఢిల్లీ ఇప్పటివరకు ప్రపంచంలోనే అత్యంత కాలుష్య రాజధానిగా ఉంది. అయితే ఈ ఏడాది నివేదికలో గ్రేటర్ ఢిల్లీ, న్యూఢిల్లీల మధ్య తేడాను చూపించింది. అయితే రెండూ కూడా టాప్ 10లోనే ఉండటం గమనార్హం. న్యూఢిల్లీ 2వ స్థానంలో నిలవగా, ప్రపంచంలోనే మొదటి కాలుష్య నగరంగా చాద్ రాజధాని ఎన్‌డిజమెనా నిలిచింది. 31 నగరాలు కాలుష్య స్థాయిలలో రెండంకెల శాతం క్షీణతను నమోదు చేశాయి. వీటిలో పది యుపిలో ఉండగా, ఏడు హర్యానాలో ఉన్నాయి. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా ఢిల్లీ తర్వాతి స్థానంలో నిలిచింది.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం





నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి:విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు పూర్తిగా దగ్ధమైన విషాద ఘటన నూజివీడు నియోజకవర్గ పరిధిలోని ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. అందరూ నిద్రిస్తుండగా సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గురై ఇల్లు దగ్ధమైంది. మంటలను గమనించిన ఇంటి యజమాని వల్ల శలారపు దాసు, కుటుంబ సభ్యులు హుటాహుటిన బయటకు తరలివచ్చారు. సమీపములోని వారు సమాచారం అందించడంతో నూజివీడు అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ అగ్నిప్రమాదంలో వంటగ్యాస్ సిలిండర్ పేలడం, ఇంటిలోని సామాగ్రి మొత్తం పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. కట్టు బట్టలతో బాధితులు వల్ల శిలారపు దాసు కుటుంబ సభ్యులు రోడ్డుపై నిలుచున్నారు.

పిఏసిఎస్ అధ్యక్షుని ఆర్థిక సాయం:

అగ్ని ప్రమాదానికి సంబంధించి సమాచారం అందుకున్న గ్రామంలోని పిఏసిఎస్ అధ్యక్షులు ఈలప్రోలు వెంకటసుబ్బయ్య బాధితులను పరామర్శించారు. తక్షణ సాయం గా వ్యక్తిగతంగా 10 వేల రూపాయల నగదును వితరణగా అందించారు. మండల తహసిల్దార్ ఉదయ భాస్కర్ తో చర్చించి జగనన్న కాలనీ పథకంలో ఇంటి నిర్మాణాన్ని మంజూరు చేయించనున్నట్లు హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు.

## భార్య, భర్తలను ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు భర్త మృతి, భార్య పరిస్థితి విషమం



గుడివాడ : గుడివాడ నేషనల్ హైవే 214 పై బైకును ఢీ కొట్టిన ట్రావెల్స్ బస్సు సంఘటన స్థలాం వద్ద వాహనదారుడు చాపరాల వెంకన్నమృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసకుంది. స్థానికులు తెలిపిన వివారల ప్రకారం ముదినేపల్లి మండలం కోడూరు గ్రామానికి చెందిన చాపరాల వెంకన్న దంపతులు మంగళవారం తెల్లవారుజామున గుడివాడ నుండి వారి బైకు వెళ్ళాడం జరిగిందన్నారు. గుడివాడ రూరల్ మండలం మల్లాయపాలెం వద్ద ముదినేపల్లి నుండి గుడివాడ వైపు వస్తున్న దాసరి ట్రావెల్స్, బస్సు నెంబర్ 2255 మితిమీరిన వేగంతో వస్తూ బైకును ఢీనట్లు స్థానికులు తెలిపారు. బైకుపై వెళుతున్న చాపరాల వెంకన్న అక్కడికక్కడే మృతి చెందాడు. అతని భార్య అపస్మార్క స్థితిలో కొనఊపిరితో కొట్టుమిట్టాడుతోంది స్థానికుల సమాచారం. 108 వాహనం ద్వారా కోన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఆమెను మెరుగైన వైద్యం కోసం గుడివాడ గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకు వెళ్ళటం జరిగిందన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాలుడు వైద్యానికి కంబాల శ్రీనివాసు 1లక్ష రూ.లు చేయూత



గోకవరం ప్రజా పాలన మార్చ్ 14 :గోకవరం గ్రామానికి చెందిన కంబాల శ్రీనివాసరావు ఉద్యోగ రీత్యా హైదరాబాద్ లో ఉంటున్నాను మా గ్రామానికి చెందిన పొట్నూరి సతీష దంపతుల (రెండున్నర సంవత్సరాలు) అక్షయ్ రామ్ కి అంతుచిక్కని రోగం.బోన్ మారో ట్రాన్సిషేషన్ చెయ్యాలని వైద్యులు తెలపడంతో ప్రస్తుతం ఆ చిన్నారిని తమిళనాడు చెన్నై వేలూరు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తూన్నారు. బాబు వైద్యానికి సుమారు 30 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో ప్రస్తుతం ఆ కుటుంబం కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు. మా మండల మాజీ జెడ్పిటిసి బోసు తెలిపారు నా వంతు సహాయంగా అక్షయ్ రామ్ వైద్యం కోసం కంబాల శ్రీనివాస్ 1లక్ష ఆర్థిక సహాయం చేశారు చిన్నారి ప్రాణాదానం కోసం దాతల ద్వారా సుమారు 13 లక్షల వరకు ఆర్థిక సాయం అక్షయ్ వైద్య నిమిత్తం కుటుంబ సభ్యులకు వెళ్లాయని మాజీ జెడ్పిటిసి పాలూరు బోసు బాబు తెలిపారు అభం శుభం తెలియనీ ఆ చిన్నారి ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ స్పందించి తమకు తోచిన సహాయాన్ని అందజేస్తున్నారు అక్షయ్ రామ్ వైద్యానంతరం స్వగృహానికి తిరిగి రావాలని గామస్తులు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలోకంబాల శ్రీనివాసరావు మిత్ర బృందంవరసాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకున్న టిడిపి.. సభ నుంచి వాకౌట్



అమరావతి : ఏపీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించారు. అయితే గవర్నర్ ప్రసంగంలో వద్ధి రేటుపై టీడీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో గవర్నర్ ప్రసంగానికి అడ్డుపడ్డారు. దీంతో కాసేపు సభలో గందరగోళం నెలకొంది. కల్పిత లెక్కలను గవర్నర్‌తో జగన్ సర్కార్ చెప్పిస్తోందని టీడీపీ ఆరోపణలు చేసింది. కేబినెట్‌లో 70శాతం బీసీలకు అవకాశం ఇచ్చామని గవర్నర్ తెలిపారు. గవర్నర్‌తో అన్నీ అసత్యాలే పలికిస్తున్నారని సభ నుంచి టీడీపీ నేతలు వాకౌట్ చేశారు. దిశా యాక్ట్‌ను ఇంప్లిమెంట్ చేస్తున్నామని గవర్నర్ చెప్పగా... దిశా యాక్ట్ పెద్ద ఫేక్ అని, దీనిని కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది అని టీడీపీ పేర్కొంది. అలాగే రైతు భరోసా కేంద్రాలకు సంబంధించి గవర్నర్ మాట్లాడుతున్న సమయంలో రైతులకు ఒరిగిందేమీ లేదంటూ టిడిపి సభ్యులు తెలిపారు. ప్రాజెక్టుల అంశానికి వ్యతిరేకంగా టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు. పోలవరం, వెలుగొండ ప్రాజెక్టులో పురోగతి, 54 ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో 14 పూర్తి చేశామని గవర్నర్ తెలిపారు. గవర్నర్ వ్యాఖ్యలతో సభలో పలుమార్లు టీడీపీ నేతలు నిరసన తెలిపారు. అసత్యాలు భరించలేకపోతున్నామంటూ టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు. ఈ క్రమంలో టీడీపీ, వైసీపీ సభ్యులకు మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో గవర్నర్ వెయిట్.. వెయిట్ అంటూ ఇరు పార్టీల సభ్యులను శాంతిపజేశారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పనిచేసి వచ్చారన్న విషయాన్ని విస్మరించి గవర్నర్ చేత అసత్యాలు చెప్పిస్తున్నారంటూ టీడీపీ సభ్యులు సభ నుంచి వెళ్లిపోయారు.

## శేకూరు లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం






శేకూరు: చేబ్రోలు మండల పరిదిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో నేడు మార్చి 14 న జాతీయ నులిపురుగుల నిర్మాలన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం నకు సీనియర్ ప్రధానోపాధ్యాయులు శ్రీ గురజాల శ్రీ నివాసరావు అధ్యక్షత వహించగా, ఎపిటిఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షులు శ్రీ మేకల సుబ్బారావు విద్యార్థులు కు నులిపురుగుల మందులిచ్చి,కార్యక్రమమును ప్రారంబించారు.ఈ కార్యాలయం లో అంగన్ వాడి టీచర్స్ శ్రీ మతి రత్న కుమారి, శ్రీ భవాని శ్రీ మతి వీరరాఘవమ్మ, శ్రీ మతి దేవమణి శ్రీ మరి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## అవినాష్‌రెడ్డిని నాలుగు గంటలపాటు ప్రశ్నించిన సీబీఐ



హైదరాబాద్ :మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో కడప ఎంపీ అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు నాలుగు గంటల పాటు విచారించారు.మంగళవారం ఉదయం 11.30 గంటల సమయంలో సీబీఐ కార్యాలయానికి చేరుకున్న అవినాష్‌రెడ్డిని సీబీఐ ఎస్పీ రామ్‌సింగ్ నేతృత్వంలో అధికారులు ప్రశ్నించారు. వివేకా హత్యకేసులో ఇప్పటి వరకు అవినాష్‌రెడ్డి విచారణకు హాజరు కావడం ఇది నాలుగో సారి. వివేకా హత్యకేసు విషయం బాహ్య ప్రపంచానికి ఉదయం 6గంటలకు తెలిస్తే.. అవినాష్‌రెడ్డితో పాటు ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డికి అంతకు ముందే తెలుసని సీబీఐ భావిస్తోంది. హత్యాస్థలిలో రక్తపు మరకలు తుడిచివేయడం, మఅతదేహానికి కట్లు కట్టి ఆసుపత్రికి తరలించడం, గుండెపోటుగా ప్రచారం చేయడంలో అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి కీలక పాత్ర పోషించారనేది సీబీఐ వాదన. వివేకా హత్యకు కొన్ని గంటల ముందు.. ఈ కేసులో నిందితుడిగా ఉన్న సునీల్ యాదవ్ 15 నిమిషాల పాటు అవినాష్‌రెడ్డి ఇంట్లో ఉన్నాడని గూగుల్ టేక్‌అవుట్ ద్వారా సీబీఐ ఆధారాలు సేకరించింది. ఈ నేపథ్యంలో వివేకా హత్యకు అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి భారీ కుట్ర చేసి ఉంటారని సీబీఐ అనుమానిస్తోంది. అవినాష్‌రెడ్డి కాల్ డేటా ఆధారంగా ఆర్థిక పరమైన, రాజకీయ అంశాలతో కూడిన కుట్రతో హత్య జరిగి ఉండొచ్చని సీబీఐ భావిస్తోంది. ఈ అనుమానాల నివఅత్తి కోణంలోనే అవినాష్‌రెడ్డిని ప్రశ్నించినట్టు తెలుస్తోంది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 15, మార్చి 2023

# రవాణా రంగ కార్మికుల జీవితాల్లో వెలుగునిండేనా ?

రహదారి రవాణా రంగం దేశ ప్రగతికి అత్యంత ముఖ్యమైనది, రవాణా మౌలిక సదుపాయాలు దేశం యొక్క పురోగతికి వేగం మరియు సామర్థ్యాన్ని పెంచుతుంది.వస్తువులను రవాణా చేయడం మరియు పంపిణీ చేయడంలో నగరాల్లో నడుస్తున్న స్థానిక రవాణా కీలక పాత్ర పోషిస్తుంది. భారత దేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్న రంగం రవాణా రంగం, అంతటి ప్రాధాన్యత కలిగిన రవాణా రంగానికి ప్రభుత్వాలు చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని. వ్యవస్థలో రవాణా రంగం అతి కీలకమని గుర్తించి ప్రభుత్వాలు తోడ్పాటు నిచ్చినట్లయితే ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న ప్రజలు ప్రభుత్వానికి రుణపడి ఉంటారు. రవాణా రంగంలోకి రోజురోజుకీ కొత్త సాంకేతిక పరిజ్ఞానం ప్రవేశించడంతో పాటు తో పాటు అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి, అందువల్ల ఆ మార్పులకు అనుగుణంగా సిబ్బందిని సిద్దం చేయడం కష్టమవుతోంది. గత రెండు సంవత్సరాలుగా డీజిల్ పెట్రోల్ ధరలు డెబ్బై శాతం పెరగడంతో రవాణా రంగానికి గడ్డుకాలం ఏర్పడింది. మరోవైపు రవాణ, పోలీసు అధికారులు వేస్తున్న ఫైన్లు, చలాన్లు బాణాలై గుచ్చుకుంటున్నాయి. ఫైనాన్స్ కంపెనీలు పెనాల్టీలు, అధిక వడ్డీల రూపంలో జలగలై రక్తం జుర్రేస్తున్నాయి. ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలు ఆగిన మూడు చక్రాల బతుకు బండిని చూసి వెక్కిరిస్తున్నాయి. వెరసి ఆటో వాలా బతుకు బండి ప్రయాణం అతుకుల గతుకుల్లో అస్తవ్యస్తంగా సాగుతోంది. రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రత్యేక పరిశ్రమలు పెద్దగా లేకపోవడంతో యువకులు, నిరుద్యోగులు ఉపాధి కోసం రాష్ట్రం విడిచి వలస వెళ్లే కన్నా ఉన్న ఊరిలో జీవించడం మేలు అన్న చందంగా చాలా మంది యువకులు నిరుద్యోగులు ఆటో రంగాన్ని ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో రవాణా రంగం అతి పెద్ద ఉపాధి కేంద్రంగా మారింది. ప్రతి జిల్లాలో సుమారు 50 వేల దాకా ఆటోలు ఉన్నాయి. వీటి మీద ఆధారపడి సుమారు 50 వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ప్రభుత్వం ఉపాధి చూపకపోయినా ఆటో నడపడం ద్వారా వచ్చే కాస్తంత ఆదాయంతో బతుకుబండిని లాగుతున్నారు. కరోనా తగ్గుముఖం పట్టి ఇప్పుడిప్పుడే ఆటో డ్రైవర్లు కోలుకుంటుండగా పోలీసులు, ఆర్‌టిఎ అధికారులు చలాన్ల పేరుతో అస్త్రాలను ఎక్కుపెడుతున్నారు. అసలే పెంచిన పెట్రోల్ డీజిలు ధరలు అటో డ్రైవర్ల నడ్డి విరుస్తుండగా మరో వైపు అధికారుల వేధింపులు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు పరిస్థితి తయారయింది. కొత్తగా ప్రవేశ పెట్టిన వాహనాల చట్టాలను అనుసరించి జరిమానాల ఛార్జీలు రూ.5 వేల నుంచి రూ. 10 వేలకు మించి ఉండడంతో నెలంతా సంపాధించిన సొమ్ము ఫైన్లకే చెల్లించాల్సి వస్తోంది. దీనితో ఫైనాన్స్ కింద వాహనాన్ని తెచ్చుకుని నిర్వహించే డ్రైవర్ల పరిస్థితి మరింత దుర్భరం గా మారుతోంది. వచ్చినదంతా చలాన్లకే చెల్లించాల్సి రావడంతో నెలనెలా ఫేనాన్స్ కంపెనీలకు చెల్లించాల్సిన కంతులు పెండింగ్ పడుతున్నాయి. ఏ ఒక్క నెలకంతు గడువు కాలంలో చెల్లించకపోయినా రూ.వందలు, వేలు పెనాల్టీ పేరుతో ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. లేదంటే బండిని సీజ్ చేసి గోడౌనుకు తరలిస్తున్నారు. దాదాపు 70 శాతం మంది ఆటో డ్రైవర్లు ఫైనాన్స్ కంపెనీలో లోన్లు తీసుకుని నడుపుతున్నారు. జిల్లాలో పదుల సంఖ్యలో అక్కడక్కడా ఆటో జీవనం సాగించలేక అప్పుల బాధతో బలవన్మరణాలకు పూనుకన్న ఘటనలూ తారసపడ్డాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆటో డ్రైవర్ల ఆర్థిక పరిస్థితులు కుదుట పడే వరకు వారి పట్ల అధికారుల వేధింపులు, ఫైనాన్షియర్ల వేధింపులు లేకుండా అండగానిలిచి అదుకోవాలని ఆటో డ్రైవర్లు కోరుతున్నారు. దేశీయ రవాణా అనేది దేశ ఆర్థిక వృద్ధికి కీలకం, రవాణా సమస్యలు మరియు మౌలిక సదుపాయాల జాప్యాలు దేశం యొక్క పురోగతిని ప్రభావితం చేస్తాయని, భారతదేశానికి చాలా వేగవంతమైన మరియు సమర్థవంతమైన రవాణా వ్యవస్థలు అవసరం. ప్రభుత్వాలు పర్యావరణ అనుకూలమైన, అధిక వేగం మరియు సమర్థవంతమైన రవాణా వ్యవస్థలు చేపడితే అప్పుడే దేశం యొక్క వేగవంతమైన వృద్ధికి దారి తీస్తుంది. లారీ యజమానులు, డ్రైవర్లు మరియు లోడ్‌మెన్ సరుకులను నిర్వహించడంలో మరియు రవాణా చేయడంలో విశేషమైన సేవ అందిస్తున్నారు వారికి ప్రభుత్వం మౌలిక మరియు కనీస సౌకర్యాలు కల్పించాలి. భద్రతా చర్యలపై డ్రైవర్లకు అవగాహన కల్పించాల్సిన గురుతర బాధ్యత లారీ యజమానులు, ప్రభుత్వంపై ఉంది, డ్రైవర్లకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తే ప్రమాదాలు తక్కువగా జరిగే అవకాశాలు ఉంటాయి. అధిక శాతం రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల కారణంగానే జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతపై అవగాహన ఉంటే ప్రమాదాలను నివారించవచ్చని నిపుణులు చెబుతున్నారు. రోడ్డు భద్రతపై ప్రజలందరికీ అవగాహన కల్పించేలా ప్రతి యేటా వారోత్సవాల పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 'రోడ్డు భద్రత–ప్రతి ఒక్కరి బాధ్యత' అనే నినాదం మాటలకే పరిమితమవుతోంది. రయ్ రయ్ మంటూ వేగంగా దూసుకెళుతుండడం వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. నిబంధనలను పాటించాల్సిన బాధ్యత వాహనదారులపై ఉంది. నిబంధనలు పాటించడం లేదని విషయం ఇటీవల జరిగిన ప్రమాదాలు పరిశీలిస్తే తెలుస్తోంది. రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోవడం మానవ తప్పిదం అయితే, రోడ్లు, ఫ్లైఓవర్లను ఇంజనీరింగ్ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించకపోవడం ఆయా ప్రభుత్వ శాఖలది తప్పు. ఎవరో చేస్తున్న తప్పును మరొకరు బలవుతున్న పరిస్థితులు రోడ్డు ప్రమాదాల వల్ల స్పష్టంగా తెలుస్తోంది. ప్రమాదాలు జరిగినప్పుడు తప్ప తర్వాత మళ్లీ ఆ విషయానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదు. చాల నగరాలలో ఫ్లైఓవర్ల నిర్మాణంలో డిజైన్ లోపం ఉందనే విషయాన్ని రోడ్డు భద్రత అంశంపై పనిచేస్తున్న నిపుణులు స్పష్టం గా చెబుతున్నారు. దీనిపై సలహాలు, సూచనలు ఇస్తున్నా వాటిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇంజనీరింగ్ తప్పిదాలు, రోడ్డు భద్రతా నిబంధనలను పాటించకపోవడంవల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్నిచోట్ల రోడ్లు, ఫ్లైఓవర్ల నిర్మాణంలో ఇంజనీరింగ్ తప్పిదాలు చాలా ఉంటున్నాయి. ప్రమాదాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగిస్తూ రోడ్డు నిబంధనలను పాటించాలనే విషయాన్ని గుర్తుచేస్తూ ప్రత్యేక రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించాలి. అలాగే ట్రక్కు, రవాణా డ్రైవర్లకు ప్రతి పదిహేను కిలోమీటర్లకు టీ, కాఫీ, మంచినీరు, మజ్జిగ, లస్సి, బిస్కెట్, బ్రెడ్ బేకరీ ఐటమ్స్ అందుబాటులో ఉండాలి. ప్రతి యాభై కిలోమీటర్లకు కనీసం మూడు క్యాంటీన్లు ఉండేట్లు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. క్యాంటీన్లు సహకార సంస్థ ద్వారా లేదా నిరుద్యోగులకు ఉపాధి పెంచే విధంగా ఎవరు ముందుకు రాని పక్షంలో ధార్మిక సంస్థలకు, ఎన్జీఓ లకు ఇస్తే మంచిది. ఎక్కడా మంచినీరు లభించదు. టోల్గేట్ దగ్గర మంచినీటికి 25 నుంచి 30 రూపాయలు పెట్టి కొనాల్సిందే. అలాగే టీ, కాఫీ తినుబండారాలు అధిక రేట్లకు అమ్ముతున్నా పట్టించుకునే వారు లేరు. డ్రైవర్లకు మంచి ఆరోగ్య అలవాట్లు నేర్పితే మంచిది. డ్రైవర్ల యొక్క సంక్షేమం కొరకు నిధిని ఏర్పాటు చేయాలి. ప్రమాదవశాత్తు చనిపోయిన డ్రైవర్ మరియు క్లినర్ కుటుంబాలకు సత్వరమే పింఛను వచ్చేట్లు చట్టం తేవాలి. బస్తి మొహల్లా, గడప గడపకు డాక్టర్లను పంపుతున్న ప్రభుత్వాలు డ్రైవర్ క్లినర్ లకు ప్రత్యేక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి సుఖవ్యాధులు, చెడుఅలవాట్లు, సంక్రమిత వ్యాధులు, అంటురోగాలపై అప్రమత్తత చేస్తే కొంతమేరకు వారికి జరిగే నష్టాన్ని నివారించవచ్చు. నైట్ షెల్టార్లు, పట్టణాలలో టాయిలెట్స్ సౌకర్యం ఏర్పరచాలి. ఆర్టీఏ కార్యాలయాల ఆధ్వర్యంలో వాహనదారులు రోడ్డుపైకి వెళ్లినప్పుడు ఏ నిబంధనలు పాటించాలనే అంశంపై కరపత్రాలు, ప్రచార సాధనాల ద్వారా చెప్పించాలి. వాహనాలు నడిపేవారు అప్రమత్తంగా లేపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఏ రోడ్డుపై ఎలా వెళ్లాలి? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి నిబంధనలు అమలు చేస్తున్నాయనే అంశాలను తెలియజేసి ప్రమాదాలకు దూరంగా ఉండేట్లు చూడాలి.

# రోత పుట్టిస్తున్న తెలుగు రాజకీయాలు




భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత గత వారం తన మందీ మార్బలంతో ఢిల్లీ వచ్చి మహిళలకు రిజర్వేషన్ కావాలంటూ జంతర్ మంతర్ వద్ద రోజంతా ధర్నా చేశారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన 8 ఏళ్ల తర్వాత ఆ పార్టీకి మహిళా రిజర్వేషన్లు ఎందుకు గుర్తుకు వచ్చాయో అందరికీ తెలుసు. ఈ ధర్నాలో పాల్గొని, కవితకు అండగా నిలిచిన వామపక్ష నేతలకు ఇంకా బాగా తెలుసు. కేసీఆర్ తొలిసారి ఏర్పాటు చేసిన మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా స్థానం కల్పించలేదు. ఆ తర్వాత కేవలం ఇద్దరు మహిళలకే అవకాశం ఇచ్చారు. ఆ సమయంలో కవితకు మహిళా రిజర్వేషన్ ఎందుకు గుర్తుకురాలేదు? మద్యం కుంభకోణంలో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా అరెస్టు అయిన తర్వాత తనను ఈడీ విచారణకి పిలిపించడం ఖాయమని తెలియడంతో తానేదో పెద్ద ప్రజా నాయకురాలిగా గుర్తింపు పొందేందుకు, తనపై ఆరోపణల నుంచి జనం దృష్టి మళ్లించేందుకు కవిత ఈ ధర్నా నిర్వహించారని స్పష్టమవుతోంది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు కూడా తన స్వంత కూతురు మద్యం వ్యాపారం చేస్తే మందలించాల్సిందిపోయి దాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవడం దారుణం. మోదీ ప్రభుత్వం తమలాంటి అమాయకులను ఈడీ కేసుల్లో ఇరికిస్తున్నారంటూ మరికొందరు అవినీతిపరులతో లేఖ రాయించి పబ్బం గడుపుకోవాలని ఆయన ప్రయత్నించారు. కవితను ఈడీ విచారణకు పిలిపిస్తే ఆమెకు మద్దతుగా మంత్రివర్గంలో ఉన్న తన కుటుంబసభ్యులు కేటీఆర్, హరీశ్‌లతో పాటు అనేకమంది మంత్రులు, కార్యకర్తలను ఢిల్లీకి పంపించి సంఘీభావం తెలిపేందుకు కేసీఆర్ ప్రయత్నించిన తీరు, కోట్లాది రూపాయలు కటౌట్లకు, ప్రచారానికి వెచ్చించిన తీరు ఎవరికైనా ఏహ్యభావం కలిగిస్తుంది. గతంలో తన స్వంత పార్టీ సభ్యుడు ఆలె నరేంద్ర ఏదో కేసులో ఆరోపణలు ఎదుర్కొన్నారన్న పేరుతో పార్టీ నుంచి బహిష్కరించిన కేసీఆర్ అదే నీతి తన స్వంత కూతురు కవిత విషయంలో ఎందుకు వర్తింపచేయలేదు? తన మంత్రివర్గంలో సహచరుడైన ఈటల రాజేందర్‌ను తప్పుడు కేసుల్లో ఇరికించి పార్టీ నుంచి బయటకు పంపేంతవరకూ నిద్రపోని కేసీఆర్ కవిత విషయంలో మాత్రం హంగామా ఎందుకు సృష్టిస్తున్నారు? స్వంత కూతురుకు ఒక నీతి, ఇతరులకు మరో నీతా? అసలు ఢిల్లీ మద్యం వ్యాపారంలో కవిత ఎందుకు పాల్గొనాల్సి వచ్చింది? హైదరాబాద్, నిజామాబాద్, ఇంకా తెలంగాణలోని అనేక ప్రాంతాల్లో వేల కోట్ల మేరకు అక్రమాలకు పాల్పడి స్వాహా చేసింది చాలక చివరకు తాను ఒక మహిళనని కూడా మరిచిపోయి, కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించేందుకు కాదా ఆమె ఈ వ్యాపారంలోకి దిగింది? తెలంగాణలో జరుగుతున్న గలీజ్ దందాలను ఢిల్లీకి కూడా విస్తరింపచేసి, హవాలా మార్గంలో కోట్లాది రూపాయలు ఢిల్లీకి పంపి బినామీల పేరుతో మద్యం వ్యాపారం చేస్తే ఎవరూ గమనించరని ఆమె భావించినట్లు కనపడుతోంది. అరుణ్ రామచంద్రపిళ్లై, అభిషేక్ బోయినపల్లి, బుచ్చిబాబులు ఎవరో తనకు తెలియదని, ఢిల్లీకి వచ్చి హోటల్‌లో మంతనాలు చేయలేదని కవిత చెబితే వినడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అమాయకులు కాదు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయాల్లో అవినీతిపరుల ఆటకట్టించేందుకు ఇలాంటి దర్యాప్తు సంస్థల పనితీరును కట్టుదిట్టం చేశారు. అధునాతన టెక్నాలజీ ద్వారా ఎవరూ తప్పించుకుపోకుండా చూడాలన్నారు. 'మీరు ఎవరో ఏదో అంటున్నారని ఆలోచించకండి, నిజాయితీగా మీ పని మీరు చేసి అవినీతిపరులను తుదముట్టించండి' అని ఆయన వారి భుజం తట్టిన తర్వాత అధికారులు నిర్భయంగా పనిచేయడం మొదలుపెట్టారు. కవిత లాంటి అనేక మంది తాము తప్పుచేయకపోతే భయపడాల్సిన అవసరం లేదు. కాని తాము తప్పు చేశామని తెలిసినందువల్లే వారు గగ్గోలు పెడుతూ, మోదీ ప్రభుత్వం తమపై కక్ష సాధిస్తున్నాదంటూ ఊరూ వాడా ఏకం చేసే ప్రయత్నం చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇదే తంతు. నాలుగేళ్ల క్రితం వైఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు, మాజీ మంత్రి వివేకానంద రెడ్డిని దారుణంగా హత్య చేశారు. స్వంత బాబాయి హత్య జరిగితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన నాలుగేళ్ల హయాంలో నిందితులను గుర్తించి సాక్ష్యాధారాలతో సహా రుజువు చేసి శిక్షపడేలా చేసేందుకు అన్ని అవకాశాలున్నాయి. అయినా గత నాలుగేళ్లూ పోలీసులు చేతులు ముడుచుకుని కూర్చున్నారు. తొలుత ఈ హత్య హత్య కాదని గుండెపోటు మరణమని చిత్రించేందుకు యత్నించారు. హత్య జరిగిన స్థలంలో సాక్ష్యాధారాలను తుడిచిపెట్టే ప్రయత్నం చేశారు. సిబిఐ విచారణకు తామే డిమాండ్ చేసి తర్వాత ఆ విచారణను అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు. సిబిఐ విచారణకు దిగిన తర్వాత ఒకరిద్దరు సాక్షులు అనుమానాస్పద స్థితిలో మరణించారు. బాబాయి కూతురు, చెల్లెలైన సునీత సిబిఐ విచారణకు పట్టుబట్టి విచారణ సరైన దిశలో జరిగేందుకు కారకురాలైతే చివరకు ఆమెనే హంతకురాలిగా ప్రచారం చేస్తున్నారు. వివేకానందరెడ్డి కుటుంబంలో ఆస్తుల తగాదాయే ఈ హత్యకు కారణమని హత్యకేసులో ప్రధాన నిందితుడైన అవినాష్ రెడ్డి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. చివరకు సిబిఐ పైనే ఆరోపణలు చేసే పరిస్థితి ఏర్పడింది. సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారాలు, నిందలు, బూతుల వర్షం కురిపిస్తున్నారు. అసలు అవినాష్ రెడ్డిని కాపాడేందుకు జగన్మోహన్ రెడ్డి, ఆయన సలహాదారు నజ్జల రామకృష్ణారెడ్డి ఎందుకు ప్రయత్నిస్తున్నారు? హత్య జరిగిన తర్వాత అవినాష్ రెడ్డి జగన్ కుటుంబ సభ్యులతో ఏమి మాట్లాడారు? గూగుల్ టేకౌట్ వంటి టెక్నాలజీ సహాయంలో సిబిఐ రంగంలోకి దిగి వేగంగా విచారణ జరుపుతుంటే తీగలాగితే డొంక కదిలినట్లవుతుందని జగన్ భయపడుతున్నట్లు స్పష్టమవుతోంది. దుర్మార్గమేమంటే ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ అధికారంలో ఉన్న వారు సిబిఐని నిందిస్తున్నారు. రోత పుట్టించే విషయం ఏమంటే ఉభయ రాష్ట్రాల అధికార పక్షాల వారు ఢిల్లీ వీధుల్లో తెలుగు ప్రజల పరువు తీయడం. ప్రతి రెండో రోజూ జగన్ ప్రభుత్వం ఏదో ఒక కేసులో తమ అక్రమాలను సమర్థించుకునేందుకు దేశ సర్వోన్నత న్యాయస్థానంలో పోరాడుతోంది. రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల్లో ముంచేసి దివాళా తీసేసి భిక్షా పాత్ర పట్టుకుని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖల చుట్టూ తిరుగుతోంది. ఇప్పుడు తన స్వంత బాబాయి హత్య కేసులో సిబిఐనే జగన్మోహన్ రెడ్డి వేలెత్తి చూపడం దారుణం. ఇక కేసీఆర్ రాష్ట్రంలో కాళేశ్వరం, మిషన్ భగీరథ, రియల్ ఎస్టేట్‌తో సహా అనేక అంశాల్లో లక్షల కోట్లు స్వాహా చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజల దృష్టి మళ్లించేందుకు భారత రాష్ట్ర సమితి అనే పార్టీని పెట్టడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నవ్వుల పాలు చేస్తోంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో సొంత కుమార్తె ఇరుక్కుంటే చట్టాన్ని తన పని తాను చేసుకోనిచ్చే బదులు మొత్తం పార్టీని, తెలంగాణ ప్రజలను ఆమె ప్రయోజనాలకోసం ఉపయోగించుకునేందుకు ప్రయత్నించడమేమిటి?

# భగవత్ లెక్కలు కరెక్టేనా?

గడచిన చరిత్రకు సంబంధించి కొత్త విషయాలు వెలుగులోకి వస్తూనే ఉంటాయి. మన చరిత్ర విషయంలో ఇది మరింత స్పష్టంగా కనపడుతుంది. సంప్రదాయాలు, కట్టుబాటులు, ఆహార అలవాట్లు, ఆరాధనా పద్ధతులు, వేషభాషల్లో మనంత వైవిధ్యం ఏ పెద్ద దేశంలోనూ లేవు. ఈ వైవిధ్యం ఇంకా తరగని గనిగానే ఉంది. తవ్వితీస్తే చీకటికోణాలే కాదు. మనం గమనించని వెలుగులెన్నో దొరుకుతాయి. ఇతర దేశాల కంటే ఎక్కువ శ్రమిస్తేనే ఆ వెలుగులు మనకు కనపడతాయి. మన చరిత్రకారులకు ఎక్కడా లేని విషమ పరీక్షలు ఉన్నాయి. ప్రత్యక్ష అనుభవ సారంతో నిజ జీవితాలను చిత్రీకరించిన పుస్తకాలు మన చరిత్రలో చాలా అరుదు. కాళిదాసుడు మనకు మహాకవి. సంస్కృత సాహిత్యంలో ఆయనతో తూగ గలిగిన కవులను వేళ్లమీద లెక్కపెట్టవచ్చు. కానీ కాళిదాసు స్వీయ రచనలపై ఆధారపడి ఆయన ఏ కాలానికి చెందిన వ్యక్తో, ఏ ఆస్థానంలో ఉండే వారో ఇప్పటికీ నిర్దిష్టంగా చెప్పలేం. కాళిదాసుడి కాల నిర్ణయంపై వచ్చిన వ్యాసాలు వందల సంఖ్యలో ఉంటాయి. ఏకాభిప్రాయం మాత్రం శూన్యం. మన అష్ట దిగ్గజాల సంగతీ అంతే. దిగ్గజాల్లో ఎవరు కృష్ణరాయల ఆస్థానంలో కచ్చితంగా ఉన్నారనేది ఇప్పటికీ చిక్కుముడే. జరిగిన ఘటనలను ఒక కాలక్రమంలో పేర్కొనే అలవాటు మనకు లేదు. అశోకుడిని గొప్ప చక్రవర్తిగా మనమందరం పాఠాల్లో చదువుకున్నాం. కానీ 1837కు ముందు అశోకుడు ఊసే మన సంప్రదాయ రచనల్లో ఎక్కడా కనపడదు. జేమ్స్ ప్రిన్సెప్ అనే బ్రిటిషు అధికారి బ్రాహ్మి లిపిని చదవటం కనుక్కొన్న తర్వాతే మనకు అశోకుడి గురించి తెలిసింది. చరిత్రను ఉన్నదున్నట్లుగా కాకపోయినా కనీసం కొన్ని ముఖ్య సంఘటనలనైనా నమోదు చేయటంలో మన విముఖతను గమనించిన పాశ్చాత్య చరిత్ర కారులు మనకు చరిత్ర స్పృహే లేదని తేల్చారు.మన వేద, పురాణ, కావ్య, స్మృతి సాహిత్యాన్ని లోతుగా చదివినా చరిత్రకు కావాల్సిన దినుసులు కొన్నే లభిస్తాయి. కలియుగంలోని రాజ వంశాలు, రాజుల గురించి మన పురాణాలు చాలా చెప్పాయి. కానీ వంశాల జాబితాలు ఒక్కో పురాణంలో ఒక్కోలా ఉన్నాయి. ముందూ వెనుకల్లో ఎన్నో తేడాలు. శాసనాలు, నాణేలు, పురావస్తు శకలాలు, మౌఖిక సాహిత్యం, జానపద%--% గిరిజన గాథలు, విదేశీ యాత్రికుల అనుభవాలు.. ఇలా ఎన్నిటినో ఒక క్రమపద్ధతిలో అధ్యయనం చేస్తే మన చరిత్ర రూపురేఖలు కొంతే తెలుస్తాయి. సంఘటనల నమోదులో మన బలహీనతే ఇందుకు కారణం. కాళిదాసుని కాల నిర్ణయం లాగే ఇంకా పూర్తికానీ ఖాళీలెన్నో ఉన్నాయి.ఈ కఠోర శ్రమతో సంబంధం లేకుండా అప్పుడప్పుడు మనం ఆశ్చర్యపోయే వ్యాఖ్యలు కొన్ని వినపడుతూ ఉంటాయి. ఆరెస్సెస్ అధిపతి మోహన్ భగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు అచ్చంగా అలాంటివే. బ్రిటీషు పాలనకు ముందు మన దేశంలో 70 శాతం మంది విద్యావంతులుగానే ఉన్నారనీ, నిరుద్యోగం అనేదే మనకు లేదని ఆయన ఘనంగా ప్రకటించారు. మనతో పోల్చితే ఆనాడు బ్రిటన్‌లో 17 శాతం మందే విద్యావంతులుగా ఉన్నారని చెప్పారు. మన విద్యా నమూనాని అంటే 70 శాతం మంది విద్యావంతులుగా ఉన్న దాన్ని బ్రిటన్‌లో ఘనంగా అమలు చేసుకున్నారనీ, అక్కడ 17 శాతం ఉన్న విద్యావంతుల నమూనాని ఇక్కడ అమలు చేశారని వ్యాఖ్యానించారు. ఫలితంగా భారత్ 17 శాతం విద్యావంతుల దేశంగా మిగిలిపోయిందని చెప్పారు. బ్రిటీషు పాలనకు ముందు కులం, వర్ణం ఆధారంగా విద్య విషయంలో భేదభావం చూపే పరిస్థితి ఉండేది కాదని అన్నారు. ప్రజలను స్వయం ఉపాధి కర్తలుగా తీర్చిదిద్దేదిగా మన విద్య ఉండేదని కూడా వివరించారు. మన చరిత్రలోని ఏదైనా కీలక అంశం గురించి ఆరెస్సెస్ అధిపతి చెబితే గట్టిగా తీసుకునేవాళ్లు చాలా మంది ఉంటారు. ఇటీవల కాలంలో వారి సంఖ్య బాగా పెరిగిపోతోంది. సోషల్ మీడియా ప్రభావం అందుకు దోహదం చేస్తోంది. పూర్వ విద్యా వ్యవస్థ గురించి భగవత్‌లా ఇటీవల కాలంలో ఎవరూ ఈ తీరులో చెప్పలేదు. ఏ ప్రామాణిక చరిత్ర పుస్తకంలోనూ అలాంటి వ్యాఖ్యానాల్లేవు. బ్రిటీషు పాలకులు తమ పాలనను సుస్థిరం చేసుకోటానికి గ్రామాల్లో వాస్తవ పరిస్థితిని పరిశీలించారు. ఆ క్రమంలో స్థల పురాణాలను, వంశావళులను కూడా వెలికితీశారు. కులాల ప్రస్తావనలు లేకుండా సార్వజనీన విద్య ఉందన్న విషయం ఏ నివేదికల్లోనూ వెలుగులోకి రాలేదు.భారత్‌లోనే కాదు ఏ ఖండంలోనూ 18వ శతాబ్దంలో 70 శాతం విద్యావంతులున్న దేశం లేదు. మన చరిత్రలో అన్నిటిని గొప్పగుణాలుగానే భావించి వాటిని పనికట్టుకుని వెతికే ఆలోచన ఉంటే తప్ప విద్య గురించి ఇట్లా మాట్లాడుకోలేం. మద్రాసు ప్రెసిడెన్సీకి గవర్నరుగా ఉన్న థామస్ మన్రో 1822, 1826ల్లో దేశీయ విద్య గురించి పరిశీలన చేసి చాలా విషయాలు చెప్పాడు. ప్రెసిడెన్సీలో ఆనాడు 12,000 వరకూ చిన్నస్థాయి పాఠశాలలు ఉండేవి. కాస్త పై స్థాయి పాఠశాలలు 4,000 ఉండేవి. వీటిల్లో మొత్తంగా 1,61,667 మంది విద్యార్థులు చదువుకునేవారు. మొత్తం ప్రెసిడెన్సీ జనాభా అప్పటికి కోటి 23 లక్షలు ఉండేది. ఆనాటి ఇంగ్లండు జనాభా కూడా ఇంచుమించుగా అంతే ఉండేది. కానీ అక్కడ విద్యార్థులు 15 లక్షల దాకా ఉండేవారు. మరి ఎవరికీ దొరకని లెక్కలు భగవత్‌కు ఎక్కడి నుంచి వచ్చాయి? నిశితంగా చూస్తే అవి లెక్కలు అనటానికి ఆధారాలు కనపడవు. సమాజంలో వృద్ధుల్నీ పిల్లల్నీ తీసివేయగా 70 శాతం మంది జనాభా వివిధ వృత్తుల్లో ఉంటారని భగవత్ భావించారని అనుకున్నా లెక్కలు కుదరవు. ప్రతి వృత్తికీ ఒక నైపుణ్యం ఉంటుంది. ఒక ఒడుపు ఉంటుంది. కాసేపు దాన్నే విద్య అనుకుందాం. అది పుట్టుకతో రాదు. నేర్చుకోవాలి. ఈ నేర్చుకోవటాన్ని విద్యగా పరిగణించితే 70 శాతాన్నే కాదు.. దాదాపు 90 శాతాన్ని విద్యావంతుల జాబితాలో వేయవచ్చు. ఇదే లెక్క అయితే ఇంగ్లండులో 90 శాతం మంది విద్యావంతులే! అన్ని సమాజాల్లోనూ అదే పరిస్థితి. ముందూ వెనుకా చూడకుండా మన సమాజంలో అవలక్షణాలను, వెనుకబాటు తనాన్ని ముస్లిం, బ్రిటీషు పాలకుల ఖాతాలోకి తోసివేయటంతో చాలా నిజాలు సమాధై పోతాయి.

## మండేపూడి ఛటర్జీ డివిజన్లో,కొత్త సిసి రోడ్లు ప్రారంభించిన... ఎమ్మెల్యే.వెలంపల్లి



ఎన్టీఆర్ జిల్లా విజయవాడప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమగోదావరి 37వ డివిజన్ విజయవాడ నగరపాలక సంస్థ కార్యలయం నుంచి పుల మార్కెట్ వరకు సుమారు రూ 41.25 లక్షలతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి , స్థానిక కార్పొరేటర్ మండేపూడి ఛటర్జీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ 10వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఆర్థిక సహాయం అందచేసిన కార్యకర్తలు



కొమరం భీం అసిఫాబాద్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: కఘజ్ నగర్ పట్టణంలో ని టెలా శ్రీను గత వారం రోజుల క్రింద రోడ్డు ప్రమాదంలో మరణించారు. శ్రీను చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబంకి ఎల్లా వేళలా జనసేన పార్టీ అండగా ఉ ఒటుందని జనసేన పార్టీ సిర్పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ అల్లూరీ సాయి కుమార్ వారి కుటుంబనికి భరోసాను ఇచ్చరు. వారి కుటుంబనికి జనసేన పార్టీ 10వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా 50 కిలోల బియ్యము, నూనె , మరియు ఇంటి సామగ్రిని అందజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు వినేశ్ రెడ్డి, అజీజ్, పోతుల ప్రవీణ్, రాజేష్,చైతన్య పాల్గొన్నారు..

## పిల్లలకు నులి పురుగుల నిర్మూలన మందులను వేస్తున్న కార్పొరేటర్ రాజేష్



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ 51 వ డివిజన్ లో మంగళవారం నాడు పిల్లలకు నులి పురుగుల నిర్మలన మందులను స్థానిక శ్రీ తేల్లప్రోలు రాజా తెలుగు ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ మరియు అన్నపూర్ణ మున్సిపల్ ఎలిమంటిరీ మరియు హైస్కూల్ నందు కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేశ్. ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం డాక్టర్ సునీల్ పర్యవేక్షణలో పిల్లలకి మందులను వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజా హైస్కూల్ హెడ్డుమాస్టర్ హనుమంతరావు అన్నపూర్ణ స్కూల్. ,హెడ్డుమాస్టర్ ఆశా కార్యకర్తలు మరియు పి రామకృష్ణ పిళ్ళా ఆనంద్ ఎం అప్పారావు పాల్గొన్నారు.

## నాటునాటు పాటకు ఆస్కార్ రావడం భారతజాతికి దక్కినగౌరవం

**యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి**



గోదావరిఖని మార్చి 14ప్రజాపాలన ప్రతినిధి: : ఆర్ ఆర్ ఆర్ చిత్రం లోని నాటునాటు పాటకు ఆస్కార్ రావడం భారత జాతికి దక్కిన అరుదైన గౌరవం అని యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి అన్నారు. బెస్టఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ పురస్కారాన్ని ముద్దాడి ఆస్కార్ దక్కించుకున్న తొలి భారతీయగీతంగా రికార్డుకెక్కింది అని కొనియాడారు. సినీ చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మక అవార్డుగా భావించే ఆస్కార్? పురస్కారాన్ని అందుకున్న తెలుగు చిత్రం ఆర్ ఆర్ ఆర్ అని 95వ ఆస్కార్ అవార్డుల వేడుకలో ఈ చిత్రంలోని నాటునాటు పాటకు ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డ్? రావడం నిజంగా తెలుగు చిత్ర పరిశ్రమనే కాకుండ భారతదేశ కీర్తిప్రతిష్టలు ప్రపంచం నలుమూలల పిక్కటిల్లేలా గర్జించింది అని అన్నారు. హాలీవుడ్ పాటలను తలదన్నుకుంటూ చివరి వరకు చేరి నాటునాటు విజయకేతనం ఎగరవేసి తెలుగోడి సత్తా చాటడం గొప్ప విషయం అని అన్నారు. ఈచిత్రం సంగీత దర్శకుడు ఎం.ఎం కీరవాణికి, గాయకులు రాహుల్ ససిప్లిగంజ్ కి, రచయిత చంద్రబోస్?కి అభినందనలు తెలిపారు.నాటునాటు పాటకు అదిరిపోయే స్టెప్పులు వేసిన కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ కి, నృత్య దర్శకుడు ప్రేమ్‌రక్షిత్‌కి, నిర్మాత డి వి వి దానయ్య గారికి మరియు దర్శకుడు ఎస్?.ఎస్? రాజమౌళి గారికి అలాగె చిత్ర యూనిట్ కి యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి ప్రత్యేక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు.

## బోర్డ్ చైర్మెన్ గౌస్ మొహిదీన్, డైరెక్టర్ల భాషకి సన్మానం



విజయవాడ పశ్చిమ. ప్రజాపాలన ప్రతినిధి: షేక్ గౌస్ మొహిద్దిన్ (వక్ఫ్ బోర్డ్ ఛైర్మెన్)మైనారిటీల సంక్షేమానికి మరింతగా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని నిన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించడం ఎంతో సంతోషకరం అని జిల్లా వక్ఫ్ బోర్డ్ ఛైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దిన్ అన్నారు. వించిపేట నైజాంగేటు సెంటర్లో రాత్రి స్థానిక మైనారిటీ నాయకుడు షేక్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన వక్ఫ్ బోర్డ్ ఛైర్మెన్ గౌస్ మొహిద్దిన్, డైరెక్టర్ల సన్మాన కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎన్నో పదవులతో ముస్లిం మైనారిటీలకు గొప్ప మేలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ ఇప్పుడు మరింతగా మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తామని చెప్పడం ద్వారా తాను మైనారిటీల పక్షపాతినని మరో మారు నిరూపించుకున్నారు అని గౌస్ మొహిద్దిన్ అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ నజీర్ తో పాటు హబీబుల్ల,ఇమామ్ ఖాన్,అహ్మద్, గౌస్ బాషా, బాషా ఖాన్,సల్మా సుల్తానా, షేక్ షబ్బీర్,జబి తదితరులు పాల్గొన్నారు.

## 2024లో జనసేనదే అధికారం

**జనసేన 10వ ఆవిర్భావ దినోత్సవ సభకు తరలివెళ్లిన శ్రేణులు**
**మండల అధ్యక్షుడు తోట స్వామీ ఆధ్వర్యంలో బయలుదేరిన యువత**



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: రావులపాలెం, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుక సభకు తరలివెళ్లిన కొత్తపేట నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మండల అధ్యక్షుడు తోట ఆధ్వర్యంలో మార్పు కోసం పవన్ మీటింగ్ బయలుదేరిన యువత సినీ నటుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం నాడు మచిలీపట్నంలో జరగనున్న సభకు భారీగా జనం వెళ్లారు పదోవ ఆవిర్భావం దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట. ఆత్రేయపురం. రావులపాలెం. ఆలమూరు మండలాల నుండి అధిక సంఖ్యలో పలువురు నేతలు యువత కార్యకర్తలు పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బండారు శ్రీనివాస్ నాయకత్వం లో భారీ క్యాన్వాలతో బయలుదేరారు రానున్న 2024 ఎన్నికల్లో జనసేన అధికారంలోకి రావడం ఖాయమని రావులపాలెం మండల అధ్యక్షుడు తోట స్వామీ అన్నారు అన్ని వర్గాలను ఐక్యం చేసి రాష్టంలో మార్పు తీసుకొచ్చే సత్తా గల నాయకుడు దమ్మున్న ప్రజానేత పవన్ అని పేర్కొన్నారు రాష్టాన్ని అభివృద్ధి పరిచేది జనసేన ఒక్కటేనని ప్రజాక్షేమం కోరుకునేది ఏకైక జనసేవకుడు నిజాయితీ పరుడైన పవన్ కళ్యాణ్ ఒక్కరే అని ఆయన చెప్పారు తోట ఆధ్వర్యంలో జనసేన సభకు జై జనసేన జైజై జనసేన పవన్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కార్లు బస్సుల్లో శ్రేణులు తరలివెళ్లారుఈ కార్యక్రమంలో సంగీత సుభాష్, తాళ్ల దేవిడ్,చేకూరి కృష్ణంరాజు,బండారు సుబ్రహ్మణ్యం(బాబీ), దొంగ వెంకట సుబ్బారావు, బొక్కా ఆదినారాయణ,నంబు రవికుమార్, అంబటి కిషోర్, మల్లవరపు నాగబాబు, నంబు నాగు, అంబటి మణికంఠ,ఒదురి శివ, యర్రంశెట్టి రాము,బొక్కా శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు,

## కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడు



రాజంపేటప్రజాపాలన ప్రతినిధి: పట్టణం నలంద స్కూల్ వద్ద కొద్ది సేపటి క్రితం ధనుష్ అనే ఆరేళ్ల బాలుడి పై కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో ధనుష్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం ఆ బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ధనుష్ ఎల్ కే జి చదువున్నట్లు తెలిసింది. ధనుష్ నీ తిరుపతికి తరలించరు. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన ధనుష్ కు తొలుత స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రథమ చికిత్స నిర్వహించారు. అయితే మెరుగైన వైద్యం అందించాల్సి ఉండటంతో అక్కడి డాక్టర్లు తిరుపతికి రెఫర్ చేశారు. దీంతో ఆ బాలుడి కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రత్యేక వాహనంలో ధనుష్ ను తిరుపతికి తీసుకెళ్లారు.

## రక్త హీనత నివారణకు వైద్య ఆరోగ్యశాఖ కృషి అభినందనీయం!

**ఎస్.ఆర్.కె విద్యాసంస్థల ఛైర్మన్ కంఠమణి కితాబు**



నల్లజర్ల:ప్రజాపాలన ప్రతినిధి: నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తూ పిల్లల్లో రక్త హీనత నివారణకు వైద్య ఆరోగ్యశాఖ చేస్తున్న కృషి అభినంద నీయమని నల్లజర్ల లోని డాక్టర్ ఎస్.ఆర్.కె కే.ఎన్.ఆర్ విద్యా సంస్థల ఛైర్మన్ కంఠమణి నారాయణ ప్రసాద్ అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నల్లజర్ల లోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు విద్యాలయాల్లో చదువుతున్న 19 ఏళ్ల లోపు వయసున్న విద్యార్థులందరితో నులిపురుగుల మాత్రలను వైద్య ఉద్యోగులు మింగించారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్.కె కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ నారాయణ ప్రసాద్ పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు మింగించారు. కార్యక్రమంలో పాల్గొన్న నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ కలిదిండి వెంకట చంద్రశేఖరరాజు మాట్లాడుతూ, పిల్లల్లో పోషకాహార లోపం, రక్త హీనత సమస్యలను అధిగమించడానికి ఏడాది నుంచి 19 ఏళ్ల పిల్లలందరికీ నులిపురుగుల మాత్రలను నమిలి చప్పరించి మింగిస్తున్నామన్నారు. నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 14 గ్రామాల్లోని 40 అంగన్వాడి కేంద్రాల్లోని చిన్నారులకు, ప్రభుత్వ పాఠశాలలైన 24 ప్రాథమిక, 2 ప్రాథమికోన్నత, 5 ఉన్నత పాఠశాలలు, ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు, 5 ప్రవేట్ ప్రాథమిక, 2 యు.పి, 10 హైస్కూల్స్, 12 కళాశాలల్లోని మొత్తం 14 వేల 258 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను నమిలి మింగించామన్నారు. ఈ సందర్భంగా మాత్ర మింగించే విధానం గురించి ఆయన వివరిస్తూ, రెండేళ్ల లోపు పిల్లలకు సగం మాత్రను పొడి చేసి కొద్దిగా నీళు కలిపి ఇవ్వాలని, రెండు నుంచి మూడు ఏళ్ల పిల్లలకు పూర్తి మాత్రను పొడి చేసి కొద్దిగా నీళ్లు కలిపి తాగించాలని, మూడు నుంచి 19 సంవత్సరాల పిల్లలు పూర్తి మాత్రను బాగా నమిలి మింగాలన్నారు. మాత్రలు తీసుకున్న పిల్లల్లో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకునేందుకు తమ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందుబాటులో ఉన్నారని చంద్రశేఖరరాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.సుబ్రహ్మణ్యం, పూర్వపు ప్రిన్సిపాల్స్ బి.వెంకటేశ్వర్లు, ఎన్.సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సి. హెచ్.కిరణ్ కుమార్, ఆరోగ్య కార్యకర్త సి. హెచ్.జ్యోతి, ఎం ఎల్ హెచ్ పీ పల్లి మణి, ఆరోగ్య సహాయకులు జి.వి.వి.ప్రసాద్, ఆశా కార్యకర్త కవిత తదితరులు పాల్గొన్నారు.

## YSREA, EU నుండి NMUA లోకి భారీగా చేరికలు



విద్యాదరపురం ప్రజాపాలన ప్రతినిధి: నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్సులు పి.వి.రమణారెడ్డి , వై.శ్రీనివాసరావు లు కార్మిక సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషికి ఆకర్షితులై,అలాగే ఎప్పుడు కార్మికులకు అందుబాటులో ఉండే జోనల్,జిల్లా,డిపో నాయకత్వాలకి మద్దతుగా విద్యాదారపురం డిపో లో ఉన్న వై.స్.ర్.ఈ.ఏ డిపో కమిటీ ని పూర్తిగా రద్దు చేసి డిపో కార్యదర్శి జి.నాగభూషణం నాయకత్వంలో అసోసియేషన్ మొత్తం సభ్యులు,ఈ.యూ నుండి కొంతమంది మొత్తం 18 మంది సభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. శ్రీనివాసరాజు గారి సమక్షంలో యన్.ఎం.యూ లో జాయిన్ అయ్యారని తెలుపుటకు సంతోషించుచున్నాము. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఛైర్మన్ యం.జే.అయ్యప్ప ,జిల్లా అధ్యక్ష,కార్యదర్సులు డి.వి.రావు , చనుమోలు రామకృష్ణారావు,డిపో అధ్యక్ష,కార్యదర్సులు కె.బాబూరావు, పి.శ్రీనివాసరావు,అత్యధిక సంఖ్యలో ఉద్యోగులు హాజరైనారు.

## ఒంటరి మహిళను ఆదుకున్న ఉద్దానం హెల్పింగ్ సొసైటీ

వజ్రపు కొత్తూరు: ప్రజాపాలన ప్రతినిధి: వజ్రపు కొత్తూరు మండలం



నువ్వులరేవు గ్రామానికి చెందిన మువ్వల వైదేహి భర్త హార్ట్ ఎటాక్ తో 2019లో చనిపోవటంతో, అప్పటి నుండి స్థానికంగా చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఇద్దరి పిల్లలను కష్టపడి చదివిస్తుంది. రోజు వారి కూలీ కావటంతో , పని ఉంటేనే పూటగడుస్తుంది. దీనితో రోజు వారి జీవనం కష్టమవ్వటంతో తనలో తనే బాధపడుతూ కుమిలిపోతుంది. వైదేహి దీన స్థితిని గమనించిన ఉద్దానం హెల్పింగ్ సొసైటీ తమ వంతు సాయంగా ఈ రోజు 8000/-, నువ్వులరేవు గ్రామ క్రికెట్ టీం సభ్యులు ఒక 1200 /- , మొత్తం 9,200 రూపాయలను అందించారని సొసైటీ సభ్యులు తెలిపారు. ఎవరైనా ఈ కుటుంబాన్ని ఆదుకోవాలంటే ఉద్దానం హెల్పింగ్ సొసైటీ ని సంప్రదించవచ్చని తెలిపారు. అలాగే సహాయం చేయదలచిన వారు ఉద్దానం ఫోన్ పే నెంబర్ 9502165668 కు ఫోన్ పే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జోగారావు, చంటి, శ్యామ్, షణ్ముఖ, లక్ష్మణ, రాజు, కృప, అనిల్, శేఖర్, గ్రామ యువత పాల్గొన్నారు,

## సూర్యచంద్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు



పామూరు : ప్రజాపాలన ప్రతినిధి: పామూరు పట్టణంలో మమ్మీ డాడీ సెంటర్లో ఉన్న డివి మనోహర్ పద్మావతి గెస్ట్ హౌస్ లో సూర్య చంద్ర సేవా సంస్థ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఈ రెండు సంస్థల అధ్యక్షులు పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్ ఆధ్వర్యంలో మంగళవారం మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నెల్లూరు వారి సహకారంతో గుండె వ్యాధి అవగాహన మరియు ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ప్రముఖ గుండె వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ కడియాల రాంప్రసాద్ మెడికల్ క్యాంపులు ఉచితంగా గుండె వ్యాధికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. సూర్యచంద్ర సేవా సంస్థ గతంలో కూడా ఇటువంటి మెడికల్ క్యాంపులు ఎన్నో నిర్వహించి పామూరు పట్టణ ప్రజల మన్ననలు పొందారని, తద్వారా పామూరు సర్పంచిగా గెలుపొంది పామూరు పట్టణాన్ని సిమెంట్ రోడ్లతో త్రాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు అతి చేరువలో పైపు లైన్ల ద్వారా నీటిని అందించారని పామూరు ప్రజలు డివి మనోహర్ ను ఇప్పటికీ ప్రశంసిస్తున్నారని ఆ సేవ దృక్పథం ఇప్పటికీ విడనాడకుండా ప్రజలకు సేవ చేసే సంకల్పం తో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసిన డివి వెంకట మనోహర్ ప్రసాద్ ను పామూరు ప్రజలు అభినందిస్తున్నారు.

## మచిలీపట్నంలో జరిగే జనసేన పార్టీ 10వ ఆవిర్భావ సభకు పెద్ద ఎత్తున జన సైనికులతో ర్యాలీ



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం. నుండి పోతిన మహేష్ ఆధ్వర్యంలో వేల సంఖ్యలో పెద్ద ఎత్తున జన సైనికులుతో మచిలీపట్నంలో జరిగే జనసేన పార్టీ 10వ ఆవిర్భావ సభకు జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పశ్చిమ నియోజకవర్గ పోతిన వెంకట మహేష్ ర్యాలీతో కదిలి వెళ్ళాడు..

## అమలాపురం ఏరియా నుంచి డిశ్చార్జ్ అయిన 12 మంది విద్యార్థులు



అమలాపురం మార్చి 14 ప్రజాపాలన ప్రతినిధి.:అమలాపురం నియోజకవర్గం బండారులంక బండారులంక ప్రైవేట్ స్కూల్ నందు నిన్న సోమవారము కాలుష్యం ప్రభావం వల్ల అస్వస్థతకు విద్యార్థిని విద్యార్థులు గురైన విషయం తెలిసినదే. వారిలో 15 మందిని అమలాపురం ఏరియా హాస్పిటల్ ఉంచి సూపరింటెంట్ డాక్టర్ శంకర్ రావు ఆధ్వర్యంలో ఖరీదైన వైద్యం అందించారు. అయితే మంగళవారం 12 మంది విద్యార్థిని విద్యార్థులు ను హాస్పటల్ నుంచి డిశ్చార్జ్ చేస్తున్నట్లు డాక్టర్ శంకర్ రావు తెలిపారు. మిగిలిన ముగ్గురు విద్యార్థులను రేపు బుధవారం ఉదయం డిశ్చార్జ్ చేస్తామని డాక్టర్ శంకర్ అన్నారు. ఈ సందర్భంలో విద్యార్థిని విద్యార్థులు డాక్టర్లు ప్రాణాపాయం నుంచి తప్పించి మమ్మలను త్వరగా కోలుకునేందుకు తగిన వైద్యం అందించి మమ్మల్ని కాపాడారు అంటూ వారు కృతజ్ఞతలు థాంక్యు సార్ అనిచెబుతూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమలాపురం జడ్పిటిసి సభ్యులు శ్రీహరి, ప్రభుత్వ ఆస్పటల్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఢీ వార్మింగ్ డే కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జయరాం




నందిగామ మార్చ్ 14 ప్రజా పాలన ప్రతినిధి జాతీయ డి వార్మింగ్ డే ను పురస్కరించుకొని పట్టణంలోని జి ల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో డి వార్మింగ్ డే కా ర్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ జయరాం పాల్గొనిమాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఆయన పేర్కొన్నారు ప్రతి విద్యార్థి ఆ హారం తీసుకునే ముందు మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని విద్యా ర్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆల్బెండజోల్ మాత్రలను నులిపురుగుల నివారణకు తీసుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి సూచించారు ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యా యులు రాంబాబు ఇతర ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వేశ్వరరావు జన్మదిన వేడుకలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లో కనిగిరి విశ్వేశ్వరరావు టీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా 33 సంవత్సరాలు సుదీర్ఘకాలంలో పేద విద్యార్థులకు దళిత గిరిజనులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ నిరంతరాయంగా తన సేవలను అందిస్తున్నారు. ఈ సేవలను గుర్తించి గురుకుల పాఠశాల రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ వైస్ చైర్మన్ పదవిని 1998లో స్వీకరించారు ఈరోజు విశ్వేశ్వరరావు 53 సంవత్సరాలు పూర్తి చేసుకుని 54 సంవత్సరంలో అడుగుతున్నశుభ సందర్భంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులుగా ఎస్సీ ఎస్టీ బీసీ%ఉ% మైనార్టీ సంక్షేమ సేవసంఘం తరఫునరాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులుమరియు ఉత్తరంధ్ర జిల్లాల ఐపీసీ అధికార ప్రతినిధి గోరింత అప్పలరాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి సత్యానందం వల్లూరి,రాష్ట్ర ట్రెజరర్ చిలికోటి చిట్టిబాబు, గండేపల్లి మండల అధ్యక్షులు శ్రీమంతుల భాస్కర్ రావు, రాష్ట్ర మహిళా విభాగం గోరింత మహిమ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కోనసాగుతున్న శిలువ మార్గాలు



గుడివాడ : క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఉపవాసదీక్షలలో భాగంగా క్రీస్తు శిలువ మార్గ యాత్రలు గుడివాడ రూరల్ మండలంలోని తట్టివర్రులోని (ఆర్‌సిఎం) చర్చి ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం ఆర్‌సిఎం విచారణ గురువు ఫాదర్ గుజ్జుల మైఖేల్, సహాయగురువు ఫాదర్ రవికాంత్‌లు ప్రత్యేక ప్రార్ధనలతో, యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపస్సు కాలమైన 40 రోజుల పాటు ప్రతి గ్రామంలో శిలువ మార్గాలను గుడ్‌ఫ్రైడే వరకు నిర్వహిస్తారన్నారు. ప్రతి వీధిలో 14 స్థలాలు (ఘట్టాలను) వివరిస్తూ శిలువ మార్గాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్సు, ఉపదేశకులు సబ్బాష్టియన్, భాస్కర్, ఆంతోని, క్రీసురాజు, కిరణ్, సంఘ పెద్దలు, మరియదళ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కా సునీల్ రాజ్



అమలాపురం మార్చి14 ప్రజాపాలన ప్రతినిధి :తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విద్యార్థి సంఘ కార్యదర్శి నక్క సునీల్ కుమార్ అస్వస్థతకు గురైన విద్యార్థులను మంగళవారం పరామర్శించారు. వివరాలకు వెళ్లి తే అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం అమలాపురం మండల పరిధిలో బండారులంక గ్రామంలో ఉన్న విజిడమ్ ప్రైవేట్ పాఠశాల ప్రహరి వెలుపుల సోమవరం ఉదయం పది గంటలకు కొంతమంది వ్యక్తులు చెత్త చేదారం పాత వాహనాలను తగలపెట్టడంతో ఆ ప్రాంగానం అంతా దట్టమైన పొగలు వ్యాపించి పాఠశాల పై అంతస్థులో వున్న నలపై మంది విద్యార్థిని విద్యార్థులకు పొగ మరియు కాలుస్యం వ్యాపించటం మూలంగా అశ్వస్థతకు విద్యార్థులు గురైన విషయం తెలిసినదేబీఅయితే ఈరోజు మంగళవారం అమలాపురం గవర్నమెంట్ హాస్పిటల్ లో సునీల్ రాజ్ చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి వాళ్ళ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ సంఘటనకు కారకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన తెలుగుదేశం పార్టీ తరపున మంగళవారం ఉదయం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎంబిసి కన్వినర్ పెంద్రరమేష్,టి ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి కట్టా ప్రభాకర్, యల్లమెల్లి కార్తిక్ తదితురులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం తరలి వెళ్లిన జనసేన నేతలు



మొగల్తూరు, మార్చి 14 (ప్రజాపాలన ప్రతినిధి) : జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మచిలీపట్నంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ బహిరంగ సభకు మంగళవారం జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు, నరసాపురం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు భారీ సంఖ్యలో నియోజకవర్గంలోని మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలోని శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్దనుండి కార్లు, బస్సులు, మోటార్ వాహనాలలో భారీ ర్యాలీగా బయలుదేరి మచిలీపట్నం తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు బందెల రవీంద్ర, జక్కం బాబ్జి, వాతాడి కనకరాజు, వలవల నాని, పోలిశెట్టి సాంబ, రామ్ కోటి, యాతం మహేష్, కిరణ్, భారీ సంఖ్యలో నియోజవర్గ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు తదితరులు తరలి వెళ్లారు.

యువత అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నతంగా ఎదగాలి – ఒమ్మి రఘురామ్‌లి

## లిప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐ సి ఐ సి బ్యాంక్ ఉద్యోగాలకు జాబ్ మేళా ప్రారంభం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి:దేవుడు ప్రతి మనిషికి నేరుగా సహాయం చేయడని మనిషికి సహాయం చేయడానికి అవకాశాలు కల్పిస్తాడని, ఆ వచ్చిన అవకాశము సద్వినియోగ పరచుకోవడం లోనే యువత ఎదుగుదల ఉంటుందని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ కార్యదర్శి ఒమ్మి రఘురామ్ అన్నారు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు కళాశాల ప్రిన్సిపాల్ ఇ. చంద్రనాయుడు అధ్యక్షత న ఏర్పాటు చేసిన ఐ సి ఐ సి బ్యాంక్ జాబ్ మేళా కార్యక్రమ ప్రారంభ సమావేశానికి రఘురామ్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. చదువు పూర్తి చేసుకొని ఏ విధమైన అనుభవం లేకుండా ఉన్న 25 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతకు ఈ జాబ్ మేళాలో నేరుగా బ్యాంక్ లో 25000 ల జీతంతో ఉద్యోగం కల్పించడం నిజంగా మంచి అవకాశము అని ఈ అవకాశాన్ని అందరూ అందిపుచ్చుకోవాలని అన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన డిగ్రీ కళాశాలలో సుమారు నెలకు ఒక జాబ్ మేళా జరుగుతుందని, కళాశాలలో చదువుతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పరంగా ఉచిత స్కిల్ డెవలప్మెంట్ కోర్స్ లు కళాశాలలో నిర్వహిస్తున్నామన్నారు. వాటిని విద్యార్థులు, నిరుద్యోగులు ఉపయోగించుకోవాలన్నారు. ప్రతినిధి పృద్విరాజ్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ తరువాత ఐ సి ఐ సి బ్యాంక్ అంత ప్రాముఖ్యత గల బ్యాంక్ అని డిగ్రీ పూర్తి చేసిన యువతకు ట్రైనింగ్ ఇచ్చి నేరుగా బ్యాంక్ లో ఉద్యోగం కల్పిస్తామని సంవత్సరానికి 2.4 లక్షల నుండి 3.10 లక్షల జీతంతో ఉద్యోగం కల్పిస్తామని 21 రోజులు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేసారు. ఈరోజు వ్రాత పరీక్ష రేపు ఇంటర్వ్యూ ఉంటుందని ట్రైనింగ్ తరువాత పరీక్షపెట్టి ఉద్యోగంలో జాయిన్ చేసుకుంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుల శ్రీధర్, నీలపల్లి అప్పారావు, కళాశాల సిబ్బంది, యువత తదితరులు పాల్గొన్నారు

## నూజివీడు ప్రముఖుడు బొబ్బిలి కొండలరావు మృతి

నూజివీడు ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పుర ప్రముఖుడు, దివంగత నేత డాక్టర్ ఎంఆర్ అప్పారావు ముఖ్య అనుచరుడు, నూజివీడు స్పోర్టింగ్ క్లబ్ అధ్యక్షులు బొబ్బిలి కొండలరావు(89) అనారోగ్య కారణాలతో మంగళవారం విజయవాడలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.



గత నలభై సంవత్సరాలుగా స్పోర్టింగ్ క్లబ్ అధ్యక్షులుగా కొండలరావు కొనసాగుతున్నారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక డి ఏ ఆర్ కాలేజీ కమిటీ కార్యదర్శిగా గత 40 ఏళ్లుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రోటరీ క్లబ్ కి స్థలాన్ని విరాళంగా ఇచ్చిన గొప్ప దాత. ట్రిపుల్ ఐటీ కళాశాల నూజివీడు కు రావడానికి బొబ్బిలి కొండలరావు చేసిన కృషి ఎనలేనిది. క్రీడల పట్ల ఎంతో ఆసక్తి కలిగిన బొబ్బిలి కొండలు రావు, టెన్నిస్, ఫుట్ బాలు, వాలీబాల్, చెడుగుడు పోటీలలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని విజయం సాధించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా భాద్యతలు నిర్వహించి ముందు తరాలకు,నేటి క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారు. జాతీయ స్థాయిలో రెండవ మైసూర్ గా ప్రఖ్యాతి గాంచిన నూజివీడు దసరా ఉత్సవాల నిర్వహణకు బొబ్బిలి కొండలరావు ప్రముఖ పాత్ర పోషించేవారు.

ప్రముఖుల సంతాపం:

బొబ్బిలి కొండలు రావు ఆకస్మిక మృతి సమాచారం తెలియడంతో నూజివీడు ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్ అప్పారావు, కొండలరావు మృతదేహాన్ని సందర్శించి సంతాపం, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళి, మరో కో ఆప్షన్ సభ్యులు లాంప్రసాద్ రావు,మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, స్పోర్టింగ్ క్లబ్ సభ్యులు బొబ్బిలి కొండలు రావు మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

## మహిళా కానిస్టేబుళ్లకు ప్రత్యేక సమావేశం



నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి:నూజివీడు నియోజకవర్గం పరిధిలోని మండల కేంద్రమైన ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ లో సచివాలయ మహిళా కానిస్టేబుల్ లకు ప్రత్యేక సమావేశం మంగళ వారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నంబూరి చంటి బాబు మాట్లాడుతూ మండలం లోని గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణ అందరి బాధ్యత కావాలన్నారు. చిన్న చిన్న గొడవలే చిలికి చిలికి గాలి వానగా మారే ప్రమాదాలను ముందుగా గుర్తించి సమాచారాన్ని అందించాలన్నారు. ఆస్తి తగాదాలు,సరిహద్దు తగాదాలు,మద్యం సేవించి వచ్చే తగాదాలు,అక్రమ మద్యం అమ్మకాలు,వ్యాపారాలు,పెద్దల యడల వారి పిల్లల అలసత్వ ప్రవర్తన, నేర ప్రవృత్తి గల అంశాలను ఎప్పటికప్పుడు తెలియ జేయాలన్నారు. పెద్ద పెద్ద వివాదాలు చెలరేగకుండా ముందుస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.

## టీడీపీ కేశినేని శివనాథ్(చిన్ని) సౌజన్యంతో, 109వ రోజు మొబైల్ అన్న క్యాంటీన్..



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: మొబైల్ అన్న క్యాంటీన్..టీడీపీ సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్(చిన్ని) సౌజన్యంతో, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉత్తరాంధ్ర జిల్లాల ఇంఛార్జి బుద్ధా వెంకన్నమరియు తెలుగుదేశం పార్టీ బీసీ మైనార్టీ నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ నాగుల్ మీరా గారి ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ వారిచే నడపబడుతున్న మొబైల్ అన్న క్యాంటీన్ 109వ రోజు 54వ డివిజన్ వస్త్రలత వెనుక, శేష మాల్ థియేటర్ వద్ద బీసీ మైనార్టీ నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్మీ రా లికాంద్రేగుల రవీంద్రలి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈగల సాంబసాదరబోయిన ఏడుకొండలు, వస్త్రలత ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చీపుల్ల సత్యనారాయణ, చీపుల్ల వెంకటేశ్వరరావు, గణప రాము, నాగోతి రామారావు, అన్సార్ ,దవులూరి బాబురావు, గుణపర్తి జగదీష్ ,దంగేటి శివరాం ప్రసాద్, పట్నాల రమణ, వడ్డీ శంకర్ ,గుండు సుధాకర్, ముద్దాన నారాయణ, దుంపల రాంబాబు, రాజగిరి అశోక్, తదితరులు పాల్గొన్నారు

## జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుక



నరసాపురం, మార్చి 14 (ప్రజాపాలన ప్రతినిధి) :జనసేన పార్టీ10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం నరసాపురం నియోజకవర్గ చిరు, పవన్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటరులో పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవానికి గుర్తుగా 10 కిలోల కేకును కట్ చేసారు. అభిమానులకు, ప్రజలకు కేకులు, స్వీట్లు పంపిణీ చేసి పార్టీ ఆవిర్భావ వేడుకలను ప్రజలతో పంచుకున్నారు. రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో జనసేన పార్టీ అఖండ విజయం సాధించి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని ఈ సందర్భంగా వారు నినాదాలు చేశారు. అనంతరం వారు మచిలీపట్నంలో జరుగుతున్న పార్టీ ఆవిర్భావ బహిరంగ సభకు భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో చిరు, పవన్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు కోపల్లి శ్రీనివాస్, పొలిశెట్టి సాంబ, గుగ్గిలపు శివరామకృష్ణ, చెన్నంశెట్టి నాగు, కొణిదెల శ్రీనివాసు, అడ్డాల బాబి, మంచాల శ్రీను, కొట్టు బాబి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం కోసం తప్పనిసరిగా ఆల్ బెండ్ జోల్ మాత్రలు ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



బాపట్ల జిల్లా ప్రజా పాలన మార్చి.14: మంగళవారం జాతీయ నులుపురుగుల నిర్మూలనా దినోత్సవం సందర్భంగా బాపట్ల సూర్యలంక లోని కేంద్రీయ విద్యాలయం లో జిల్లా కలెక్టర్ విద్యార్థులకు ఆల్ బెండ్ జోల్ టాబ్లెట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురు గుల నిర్మూలన దినోత్సవాన్నీ ఈ నెల14 నుండి18 వరకు ప్రభుత్వం నిర్వహిస్తున్నట్ల చెప్పారు. విద్యార్థులు తప్పనిసరిగా సవత్సరానికి రెండుసార్లు నులిపురుగుల నివారణకు ఆల్ బెండ్ జోల్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. పిల్లల కు ఆల్ బెండ్ జోల్ మాత్రలు వాడడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లలు ఆరోగ్యంగా జీవించి మంచి లక్ష్యాలను సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో సూర్యలంక ఎయిర్ ఫోర్స్ కమాండర్ ఆర్.ఎస్.చౌదరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డ్రా.విజయమ్మ, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ బి.నాగేశ్వరరావు, తహశీల్దార్ కవిత,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వేగేశన నరేంద్ర వర్మఆధ్వర్యంలో 135వ రోజు అన్న క్యాంటీన్



బాపట్ల జిల్లా ప్రజా పాలన మార్చి 14: స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 135వ రోజు దాదాపు 350 మంది పేదలకు నరేంద్ర వర్మ అన్న వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

## ఇంటింటికి వైద్య సేవలు: డాక్టర్ బాబురావు



పొన్నూరు మార్చ్13( ప్రజా పాలన ప్రతినిధి) : ఇంటింటికి వెళ్లి వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది ఎప్పుడు సిద్ధంగా ఉంటారని డాక్టర్ బాబురావు అన్నారు. సోమవారం పొన్నూరు మండల పరిధి దండమూడి సచివాలయంలో 108 వాహనం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వైద్య సేవలు అందించారు. గ్రామంలో ఉన్న వివిధ అనారోగ్య సమస్యల ఉన్నవారు ఈ వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు తీసుకున్నారు. అనారోగ్యం బారిన పడిన గ్రామంలో రోగులను ఇంటికి వెళ్లి పరీక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగపర్చుకోని ఆరోగ్యవంతంగా ఉండాలని డాక్టర్ బాబురావు అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పలు చెవిటి మూగ ఆశ్రమ పాఠశాలలో లాయర్ ఆదిలక్ష్మి పుట్టినరోజు వేడుక..





రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: సంకల్పం సర్వీస్ ఆర్గనైజేషన్ పలుకు చెవిటి మూగ ఆశ్రమ పాఠశాల నందు లాయర్ ఆదిలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా మా బధిర పిల్లలకు ఉదయం అల్పాహారం ఏర్పాటు చేశార. మరియు ఇంటర్ పిల్లలకి గైడ్స్ సెట్ మొత్తం అందజేశారు. సంస్థ నిర్వాహకులు గంట కనకదుర్గ, సత్యనారాయణ పిల్లల తరఫున నుంచి సంస్థ తరఫున జన్మదిన ఆదిలక్ష్మి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బైబిలు మిషను మహాసభలు ప్రారంభం




రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: మూడు రోజుల పాటు జరిగే బైబిలు మిషను 56 వ మహాసభలు మంగళవారం మార్గాని ఎస్టేట్ ఆవరణలో ప్రారంభమయ్యాయి. సభలకు హాజరైన వేలాదిమంది దైవ జనుల మధ్య సభల కన్వీనర్ రెవ.ఎన్.జె.షారోన్ కుమార్ ప్రార్ధనతో మహాసభలు ప్రారంభించారు. కో–కన్వీనర్ ఎన్.సుదన్ షారోన్ అధ్యక్షత వహించగా రెవ.రత్నంరాజు,రెవ.శుభాకర్,రెవ.పరంజ్యోతి,రెవ.మార్టిన్ లూథర్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఏసుక్రీస్తు సాత్వికులు,ప్రపంచమంతటిని తన వైపునకు తిప్పుకొని పరలోక మార్గం చూపించారని, భక్తులు,దైవ జనులంతా శాంతి సహనాలతో మెలగాలని రెవ.షారోన్ హు కుమార్ తన సందేశంలో పేర్కొన్నారు. భక్తులందరికీ అల్పాహారం,వసతి ఏర్పాట్లు సుదర్శన్ షాపింగ్ మాల్ అధినేత సుదర్శన్ చేశారు.

## శిలా పథకాలను తొలగించడం దారుణం.. నీచపు రాజకీయాలు మానుకోవాలి: మాజీ మంత్రివర్యులు



బాపట్ల జిల్లా ప్రజా పాలన మార్చి. 14.బాపట్ల పట్టణంలో తను ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాను ప్రజల్లో ప్రజల మన్నలు ఎన్నో పొంది ఉన్నాను. గుర్తుగా ఏర్పాటు చేసిన శిలా పథకాలను మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ,కొనేశెట్టి రోశయ్య ,మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి ద్వారా ప్రారంభించాము .అటువంటి శిలా పథకాలను తొలగించడం దారుణం నీచపు రాజకీయాలు మానుకోవాలి తొలగించిన దానిపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ విచారణ చేపట్టాలని మాజీ మంత్రివర్యులు గాదె వెంకటరెడ్డి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంటూరులో కవయిత్రి మొల్ల జన్మదినోత్సవం వేడుకలు: బిసిఇఎఫ్



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: సంస్కృతంలో వాల్మీకి రచించిన రామాయణం ను తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు రామాయణం మొల్ల రామాయణం అని బి.సి.ఎంప్లాయిష్ ఫెడరేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షులు మేకల సుబ్బారావు అన్నారు. గుంటూరు నగరంలోని బి.సి.ఎంప్లాయిష్ ఫెడరేషన్ కార్యాలయం లో కవయిత్రి మొల్ల గారి జన్మదినోత్సవం సందర్భంగా ఆమెను ఘనంగా పూల మాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేకల సుబ్బారావు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కలవాయి మండలం పెదగోపవరం గ్రామంలో ఆత్మకూరి కేశవశెట్టి,రాజమ్మలకు కవయిత్రి మొల్ల జన్మించారనీ,వారి తాత రంగయ్య తిక్కన్న సోమయాజులు వద్ద లేఖకుడు,గురునాధ వారసులనీ అన్నారు.ప్రాధమిక విద్య తాత గారి ఇంట్లోనే ,సోమయాజులు వారసులచే అక్షరాభ్యాసం చేయించారనీ గుర్తించేసారు. వారే కవితలోని మెళకువలు నేర్పారనీ తెలిపారు.శాలివాహన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాజవరపు సాంబయ్య గారు మాట్లాడుతూ మల్లమ్మ( మొల్ల) చిన్నతనంలో నే ఎక్కువ కాలం వేపచెట్టు క్రిందనే ధ్యానంలో ఉండేవారనీ,,చిరుప్రాయంలోనే శ్రీ కంఠ మల్లేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ రామచరిత్ర కావ్యం రచించారనీ తెలిపారు. బి.సి.ఎంప్లాయిష్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.వి.రమణయ్య మాట్లాడుతూ కేశవశెట్టి,అతను స్నేహితులు ఆనాటి రాజాసనం వద్దకు తీసుకొని వెళ్ళారనీ, రాజు అంగీకరాంతోనే ఒక ప్రాధామిక పద్యం ను చదువు గా ,అక్కడనున్న కవులు ఈ కవితలు ను తిరస్కరించి,ఇది శూద్ర కవిత అని, అందునా ఇది స్త్రీ కవిత అని దీనిని ఆమోదించవద్దంటూ ,రాజును సాసించే స్దాయిలో వాదనలు చేసారనీ గుర్తు చేసారు. కాని రాజు మొల్లా చురుకుదనంను,ప్రజ్ఞను గమనించి ఆమెను సన్మానించి, పట్టుబట్టలు, బంగారు కాసులు తో పాటు 10ఎకరాల సాగు భూమిని కూడ బహుకరించారనీ గుర్తుచేసారు. బి.సి.ఎంప్లాయిష్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, శాలివాహన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ వరికల్లు శ్రీనివాసరావు మాట్లాడుతూ మొల్ల తమ తాతగారి ఇంట్లో ,తిక్కన్న సోమయాజులు గారి వద్ద ,కవిత లపై కొన్ని మెళకువలు నేర్చుకున్నారనీ ,తరువాత కాలంలో పద్యకావ్యాలు ను ,ముఖ్యంగా పద్య రామాయణం ను పూర్తి చేసారనీ ,ఇది గమనించిన కొందరు బ్రహ్మణులు మల్లమ్మ గారి ఉన్న నక్షత్రం, కావ్యవిషిష్ఠ లను బట్టీ మొల్లగా నామకరణం చేసారనీ గుర్తచేసారు. బి.సి.ఎంప్లాయిష్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ యం.వి.ప్రసాద్ మాట్లాడుతూ ఒకసారి తెనాలి రామకృష్ణుడు మొల్ల ని చూడటానికి వెళ్ళారనీ,మొల్లవారి తో కొన్ని చమత్కార పద్యాలు చెప్పారనీ,ఆయన సంతశించారనీ ప్రసాద్ తెలిపారు.బి.సి.ఇ.ఎఫ్ సలహా మండలి చైర్మన్ శ్రీ సాదం సత్యనారాయణ మాట్లాడుతూ నెల్లూరు నంగవేశ్వర దేవాలయంలోని శాసనాల ప్రకారం రెండోవ ప్రతాపరుద్రుడు అక్కడ వచ్చినట్లు,ఆ సమయంలో మొల్ల కవితా విశేషాలు ను చర్చించినట్లు తెలుస్తుందనీ తెలిపారు. సామాజిక ఉధ్యమకారుడు శ్రీ ఉగ్గం సాంబశివరావు మాట్లాడుతూ నెల్లూరు చరిత్ర ను రాసిన జాన్ అలెగ్జాండర్ కొరియా జన్సాన్ రచన ,నెల్లూరు గజిట్ నందలి 698 వ పేజీలో మొల్ల గారి గురించి,ఈమె నెల్లూరు వాసి అని ,పడుగుపాడులో ఉండేదనీ అని శాసనం లో ఉందనీ తెలియజేసారు.బి.సి నాయుకులు అత్తలూరి శ్రీ ధర్ ,లింగాల సాయి గారు మాట్లాడుతూ మొల్ల గారు మొదట రామాయణం ప్రతిని వారి తాత గారి ఇంటి నుండి, గుంటూరు, హైదరాబాద్ లోని విశ్వవిద్యాలయం లకి చేర్చినట్లు తెలుస్తుందనీ, దానిని అప్పటి విధ్యాశాఖామాత్యులు శ్రీ అప్పారావు,శ్రీ మతి ఉటూకూరి లక్ష్మీ కాంతమ్మ గారు సలహా మేరకు ముద్రణ చేయటం జరిగిదనీ గుర్తు చేసారు. గుంటూరు మొల్ల దేవాలయం ధర్మకర్తల కమిటీ చైర్మన్ చిరతనగండ్ల గోపాలరావు, ప్రధాన కార్య ధర్మి చిరతనగండ్ల వాసు,మహిళాకార్యధర్శి శ్రీ మతి వరికల్లు సుధాలక్ష్మీ గారు మాట్లాడుతూ ప్రస్తుతం మొల్ల దేవాలయం గుంటూరు నందలి ఆర్.టి.సి.బస్టాండు వెనుక బాగం నందు కలదనీ, దానికి ధర్మకర్తలు గా మహిళలు మాత్రమే ఉంటారనీ, ప్రతీ మంగళ,శుక్రవారం యందు భక్తులకు, పేదలకు భోజన వసతి మరియు నిత్య పూజలు కూడ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారుఈ గుంటూరు నందలి మొల్ల దేవాలయం నందు కూడ ఘనంగా పూజలు నిర్వహించారు. పుష్పాలతో అభిశేకం చేసారు. ఈ కార్యక్రమం లకు ముఖ్య అతిథి గా శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మండే పూడి పురుషోత్తం, స్దానిక కార్పరేటర్ జానబ్ షేక్ మహ్మద్, శ్రీ ఘంటసాల శ్రీ నివాసరావు, ఎ.పి.యన్.జి.ఓ గుంటూరు జిల్లా చైర్మన్,శ్రీ మతి కానూరి నాగేశ్వరి టిడ్కో డైరెక్టర్, శాలివాహన సంఘం జిల్లా ప్రెసిడెంట్ శ్రీ ఇందూరి శివన్నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ రాజవరపు ఏడుకొండలు తదితర వందలాది శాలివాహనలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధం ఆలయమైన శ్రీ ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణం పనులు పరిశీలించిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్



శ్రీకాలహస్తి ప్రజాపాలన న్యూస్:శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధం ఆలయమైన శ్రీ ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మరియు దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు కలిసి పరిసరించారు అనంతరం శ్రీ ప్రసన్న వరదరాజస్వామి వారి మూలవిరాట్ ను శుక్రవారం 17 వ తేదీన తొలగించేందుకు దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులతో మరియు ఆలయ అర్చకులతో తగు సూచనలు తెలియజేశారు.లి అనంతరం లిపాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీ వాయిలిగేశ్వర దివ్య క్షేత్రంలో నెలకొన్న వైష్ణవ దేవాలయం శ్రీ ప్రసన్న వరదరాజస్వామి ఆలయం జీర్ణోద్ధరణ పనులను పరిశీలించి చాలా వేగవంతంగా మీ యొక్క ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్ తో చర్చించి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. అయినప్పటికీ కూడా పనులలో అసంతృప్తి కలుగుతుంది వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణం పనులు ఇంకా వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులకు కోరాను అధికారులు కూడా విన్నపాన్ని స్వీకరించి ఈ శుక్రవారం 17 వ తేదీన శ్రీ ప్రసన్న వరదరాజస్వామి వారి మూలవిరాట్ను విగ్రహానికి పంచనామా జెరిపి ఆ యొక్క విగ్రహాన్ని భద్రపరచాలని నిర్ణయించామని తెలియజేశారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనతో మూలవిరాటిని తొలగించేటప్పుడు శ్రీకాళహస్తి పట్టణలోని ప్రముఖులు అందరికీ ప్రజలందరికీ తెలియజేసి ప్రజల సమక్షంలో మరియు సిసి కెమెరాలు పర్యవేక్షణలో మూలవిరాట్ ను పంచనామ కార్యక్రమాన్ని జరగాలని ఆదేశించారులి. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు ఈఈ మురళీధర్ రెడ్డి, డిఈ శ్రీనివాసులు రెడ్డి, ఏఈఈ కిషోర్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ సూర్య ప్రసాద్, ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ, మరియు కాంట్రాక్టర్లు దేవస్థాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మూరు డంపింగ్ యార్డును వెంటనే తరలించాలి



రాజమహేంద్రవరం రూరల్: ప్రజాపాలన ప్రతినిధి: బొమ్మూరు నివాసాల మధ్య ఉన్న డంపింగ్ యార్డు కాలుష్యం వల్ల పెద్దలు, పిల్లలు రోగాలబారిన పడుతున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు.డంపింగు యార్డు లో జంతు మృత కళేబరాలను తగులబెట్టడంవల్ల పొగ వ్యాప్తిచెంది ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఇది గ్రామంలోని 1500 కుటుంబాల సమస్య అని, కలెక్టర్ పట్టించుకోవాలని కోరారు. జాతీయ రహదారిపై ఉన్న డంపింగ్ యార్డు వద్ద మంగళవారంఉదయం గ్రామ ప్రజలు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన చల్లాయమ్మ మాట్లాడుతూ చుట్టు ప్రక్కల గ్రామాల చెత్త కూడా ఈ డంపింగ్ యార్డులో వేస్తున్నారని, కలెక్టర్,అధికార పార్టీ నాయకులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు.దుర్వాసనకారణంగా భోజనాలు చేయలేక పోతున్నామని, దోమల బెడద పెరిగిందని,గ్రామస్తులు జ్వరాలబారిన పడుతున్నారని ఆవేదన చెందారు.మత్సేటి ప్రసాద్ మాట్లాడుతూ డంపింగ్ యార్డులో జంతు మృత కళేబరాలను తగులబెట్టడంవల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, డంపింగ్ యార్డు తరలిస్తామని జిల్లా పంచాయతీ అధికారి ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేరలేదని మండిపడ్డారు.ఇప్పటికైనా డంపింగ్ యార్డును వేరే చోటికి తరలించాలని డిమాండ్ చేశారు.పిల్లా తనూజ మాట్లాడుతూ సమీపంలో ఎలిమెంటరీ స్కూలు, హైస్కూలు, అంగన్వాడీ కేంద్రం ఉన్నాయని, విద్యార్థులు రోగాల బారినపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.తరలించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ప్రజలు క్యాన్సర్ వంటి రోగాలకు లోనవుతున్నారని డంపింగ్ యార్డు తరలించాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి జగదాంబ అక్కడకు వచ్చి వారంరోజుల్లో డంపింగ్ యార్డు తరలించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన రాయుడు సునీల్ కుమార్, కంఠం శ్రీనివాస్, చిట్టి జగ్గునాయుడుబీనరాలసెట్టి శ్రీనివాస్బీకోట్ల దుర్గ,ఈతకోట సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నాయకులు బచ్చుల అర్జునుడికి సంతాపం ప్రకటించిన మాజీఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్



విజయవాడ మార్చి 14 ప్రజా పాలన ప్రతినిధి: ఇటీ వల కాలంలో తెదేపా నాయకులు బచ్చుల అర్జును డు మరణించిన విషయం పాఠకులకు వివిధమే ఆ యన సంతాప సభను నగరంలో ఆటోనగర్ లో గల పార్టీ కార్యాలయం నందు నెట్టెం రఘురాం ఆధ్వర్యం లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారుఈ సందర్భంగా రఘురాం, తాతయ్యలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ ల మాటను తూచా తప్పకుండా ఆచరించి నిర్వర్తించే వ్యక్తి బచ్చుల అర్జునుడు అన్నారు.పార్టీ ఆదేశించి ఏ పదవి ఇచ్చిన దానికి పూర్తిస్థాయిలో బాధ్యతాయు తంగా న్యాయం చేయగల సమర్థుడు బచ్చుల అర్జు నుడని వారు తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను కొ నియాడారు. పార్టీకి కట్టుబడి అధినేత ఆదేశానుసా రం నిరంతరం సేవలు చేశాడని అన్నారు.ఈ కార్యక్ర మంల బోండా ఉమా మహేశ్వర రావు, వీరంకి గురు మూర్తి షేక్ నాగుల్ మీరాదొంతు చిన్న మల్లికార్జునరావు ఉన్నారు

## జాతీయ నులుపురుగుల దినోత్సవం



బాపట్ల రూరల్: ప్రజాపాలన మార్చి14 పిల్లల ఆరోగ్యం కోసం తప్పనిసరిగా ఆల్ బెండ్ జోల్ మాత్రలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పిలుపునిచ్చారు. మంగళవారం జాతీయ నులుపురుగుల నిర్మూలనా దినోత్సవం సందర్భంగా బాపట్ల సూర్యలంక లోని కేంద్రీయ విద్యాలయం లో జిల్లా కలెక్టర్ విద్యార్థులకు ఆల్ బెండ్ జోల్ టాబ్లెట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్నీ ఈ నెల14 నుండి18 వరకు ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.విద్యార్థులు తప్పనిసరిగా సంవత్సరానికి రెండుసార్లు నులిపురుగుల నివారణకు ఆల్ బెండ్ జోల్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. పిల్లలకు ఆల్ బెండ్ జోల్ మాత్రలు వాడడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లలు ఆరోగ్యంగా జీవించి మంచి లక్ష్యాలను సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో సూర్యలంక ఎయిర్ ఫోర్స్ కమాండర్ ఆర్.ఎస్.చౌదరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డ్రా.విజయమ్మ, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ బి.నాగేశ్వరరావు, తహశీల్దార్ కవిత,తదితరులు పాల్గొన్నారు.

## 'బాలయ్య' సినిమా పై లేటెస్ట్ అప్ డేట్ !



సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ప్రస్తుతం బాలయ్య బాబుతో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతుంది. బాలయ్య – శ్రీలీల కాంబినేషన్ లో వచ్చే కొన్ని ఎమోషనల్ సీన్స్ ను షూట్ చేస్తున్నారు. కిడ్నాప్ కి గురి అయిన శ్రీలీలను సేవ్ చేయడానికి బాలయ్య చేసే ఫైట్స్ ను చాలా వీరోచితంగా చిత్రీకరిస్తున్నారట. మొత్తమ్మీద సినిమాలో శ్రీలీల – బాలయ్య కాంబినేషన్ లో వచ్చే ఎమోషనల్ ట్రాక్ చాలా బాగుంటుందట. ఇక బాలయ్యకి విలన్ పాత్ర కోసం బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ను తీసుకున్నారు. ఏది ఏమైనా తనదైన మార్క్ టైమింగ్ తో, తన మార్క్ డైలాగ్ లతో వరుస విజయాలను అందుకుంటున్నాడు అనిల్ రావిపూడి. అందుకే, అనిల్ – బాలయ్య కలయికలో సినిమా అనగానే ఈ సినిమా పై భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి.

## 'కబ్జ' భారీ ఓపెనింగ్స్ రాబడుతుందా ?

ప్రస్తుతం పాన్ ఇండియా సినిమా దగ్గర మన దక్షిణాది నుంచే అనేక సినిమాలు ఆల్ మోస్ట్ భారీ ఎత్తున విడుదల అవుతున్నాయి. ఈ క్రమంలో ఇండియన్ రియల్ స్టార్ ఉపేంద్ర హీరోగా నటిస్తోన్న పాన్ ఇండియా మూవీ 'కబ్జ' కూడా రాబోతుంది. పునీత్ రాజ్‌కుమార్ జయంతి సందర్భంగా మార్చి 17న తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో వరల్డ్ వైడ్‌గా ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ అవుతుంది. ఆర్. చంద్రు దర్శక నిర్మాణంలో రూపొందిన ఈ చిత్రం తెలుగులో ప్రముఖ నిర్మాత ఎన్.సుధాకర్ రెడ్డి సమర్పకుడిగా హీరో నితిన్ సొంత బ్యానర్స్ రుచిరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎన్ సినిమాస్ పతాకాలపై తెలుగులో రిలీజ్ అవుతుంది. మరి ఈ కన్నడ చిత్రం ఏ రేంజ్ ఓపెనింగ్స్ ను సాధిస్తుందో చూడాలి. ప్రస్తుతానికి ఈ సినిమా పై మంచి అంచనాలు ఉన్నాయి.




## దసరాతో నాని టార్గెట్ ఎంతంటే?

నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఒదేల దర్శకత్వంలో తెరకెక్కిన దసరా మూవీ మార్చి 30న రిలీజ్ కాబోతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ఐదు ఇండియన్ భాషలలో రిలీజ్ అవుతుంది. హిందీతో పాటు సౌత్ భాషలలో ఈ మూవీని ప్రేక్షకుల ముందుకి తీసుకొని వస్తున్నారు. తెలుగులో స్ట్రైట్ మూవీగా వస్తున్న మిగిలిన భాషలలో మాత్రం డబ్బింగ్ సినిమాలానే వెళ్తుంది. అయితే యూనివర్సల్ కాన్సెప్ట్ కావడంతో దేశ వ్యాప్తంగా అందరికి రీచ్ అవుతుందని భావిస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ మూవీ ద్వారా తాను కూడా బిగ్ స్టార్స్ జాబితాలోకి వెళ్ళాలని నాని టార్గెట్ గా పెట్టుకున్నట్లు తెలుస్తుంది. ఈ మూవీ బడ్జెట్ 60 కోట్ల వరకు ఉంటుంది. అయితే టీజర్ సాంగ్స్ ద్వారా



ఇప్పటికే మూవీ బిజినెస్ గ్రాండ్ గానే జరిగింది. తెలుగులోనే ఈ మూవీ ఏకంగా వంద కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. మిగిలిన భాషలలో కూడా కాస్త స్ట్రాంగ్ గా అయ్యిందనే మాట వినిపిస్తుంది. దీనికి కారణం తెలుగు నుంచి వస్తున్న పాన్ ఇండియా మూవీ అనే బ్రాండ్ అని చెప్పాలి. టాలీవుడ్ నుంచి ఇప్పటి వరకు వచ్చిన అన్ని పాన్ ఇండియా సినిమాలు సక్సెస్ ని అందుకున్నాయి. ఈ కారణం గానే నాని సినిమాకి డీసెంట్ బిజినెస్ మిగిలిన భాషలలో జరిగిందని అంచనా. ఇదిలా ఉంటే ఈ మూవీ తో కచ్చితంగా నాని వంద కోట్ల షేర్ అందుకుంటాడు అని ట్రెండ్ పండితులు అంచనా వేస్తున్నారు. అయితే నాని మాత్రం ఈ మూవీతో ఏకంగా 150 కోట్ల షేర్ ని రాబట్టాలని టార్గెట్ గా పెట్టుకున్నట్లు సమాచారం. దీనికోసమే అన్ని భాషలలో ప్రమోషన్ బాద్యతలని తన భుజాల మీద వేసుకున్నారని టాక్. అయితే నాని అనుకుంటున్న 150 కోట్ల షేర్ టార్గెట్ అంటే అంత ఈజీ కాదు. కాని అందుకుంటే మాత్రం నెక్స్ట్ నాని సినిమాలకి మార్కెట్ పరంగా మరింత్ రీచ్ ఉంటుందని అంచనా వేస్తున్నారు. కేర్తి సురేష్ కి తెలుగుతో పాటు తమిళ్ మలయాళీ భాషలలో మంచి మార్కెట్ ఉంది. అలాగే మ్యూజిక్ దర్శకుడు సంతోష్ నారాయణన్ కి తమిళంలో మంచి హైప్ ఉంది. వీరి ద్వారా ఆయా భాషలలో సినిమాకి మంచి కలెక్షన్స్ వస్తాయని ఆశిస్తున్నారు.

## సమ్మర్ సినిమాలు.. గేట్ రెడీ!


సమ్మర్ సీజన్కు చాలా సినిమాలు ఈసారి సందడి చేయబోతున్నాయి. ఆ సినిమాల కోసం సినీ అభిమానులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అందులో పలువురు యువ నటులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి కిడా సిద్ధంగా ఉన్నారు. ఇక 2023 వేసవిలో 20 చిత్రాలతో నిండిన షెడ్యూల్తో సినీ ప్రేమికులకు ట్రీట్గా ఉంటుందని హామీ ఇస్తున్నారు. మార్చి 30న సీజన్ను నాని దాసరా సినిమాతో ప్రారంభించబోతున్నాడు. నాని దసరా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ కు బిగ్గెస్ట్ ట్రీట్. ఇక ఈ భారీ బడ్జెట్ చిత్రంతో అభిమానులు విజువల్ ఫస్ట్ ను ఆశించవచ్చు. ఇక ఏప్రిల్కి వెళితే.. ఆ నెల 7వ తేదీన రావణాసురుడు మీటర్ అలాగే అహింస అనే మూడు సినిమాలను ఒకేసారి విడుదల చేయడంతో మరో సందడితో ప్రారంభమవుతుంది. ఆ తర్వాతి వారం మరో మూడు సినిమాలు శాకుంతలం గూఢచారి అలాగే బిచ్చగాడు 2.. 14న విడుదలవుతాయి. ఆ తర్వాత విరూపాక్ష – నేను స్టూడెంట్ సర్ 21న విడుదలవుతాయి. చివరగా 28న ఏజెంట్ విడుదల కానుంది. ఇది యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్గా ఉండబోతోంది. ఇక మే నెలలో 5వ తేదీన రామ బాణం ఉగ్రం అనే రెండు సినిమాలు విడుదల కానున్నాయి. ఆ తర్వాతి వారం 12న కస్టడీ హనుమాన్ సినిమాలు ఒకేసారి విడుదలవుతాయి. ఆ తర్వాత 18న అన్నీ మంచి శకునములే రానుంది. 19వ తేదీన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి బెదురులంక అనే రెండు సినిమాలు విడుదలవుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమాలపై కూడా మంచి అంచనాలు ఉన్నాయి. మొత్తం




మీద 2023 వేసవి కాలం సినీ ప్రేమికులకు విభిన్న శ్రేణిలో సినిమాలను ఎంచుకోవడానికి ఒక ఉత్తేజకరమైన సమయంగా సెట్ చేయబడింది. యాక్షన్ కామెడీ రొమాన్స్ అలాగే డ్రామా సినిమాలను ఇష్టపడే ప్రతీ ఒక్కరికీ ఏదో ఒక సినిమా మంచి ఎంటర్టైన్మెంట్ అందించే అవకాశం ఉంది. కాబట్టి మరపురాని వేసవి కోసం సిద్ధంగా ఉండండి!

## మరో బాలీవుడ్ బ్యూటీతో చరణ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కి ఆర్ఆర్ఆర్ సినిమా ఆస్కార్ ఎంట్రీతోనే గ్లోబల్ స్టార్ అనే గుర్తింపు వచ్చేసింది. జేమ్స్ కామెరూన్ లాంటి లెజెండరీ దర్శకుడు ఏకంగా రామ్ చరణ్ పెర్ఫార్మెన్స్ కి ఫిదా అయిపోయారు. ఇప్పటికే పలు అంతర్జాతీయ మీడియా చానల్స్ లో చరణ్ ఇంటర్వ్యూలు ఇచ్చారు. త్వరలో ఒక హాలీవుడ్ ప్రాజెక్ట్ కూడా ఉంటుందని కన్ఫర్మ్ చేశారు. మొత్తానికి రామ్ చరణ్ ఇమేజ్ ఇప్పుడు టాలీవుడ్ లో ఆకాశం అంత ఎత్తులో ఉంది. ఒకప్పుడు నెపో కిడ్ అంటూ విమర్శలు చేసిన అందరి నోళ్ళు మూయిస్తూ మెగాస్టార్ చిరంజీవి ఇమేజ్ ని సైతం దాటుకొని వెళ్ళిపోయాడు. మెగాస్టార్ చిరంజీవి చరిష్మాతోనే హీరోగా ఎంట్రీ ఇచ్చిన తనకంటూ



ఒక యునిక్ స్టైల్ ని రామ్ చరణ్ ఏర్పరుచుకున్నారు. రంగస్థలం సినిమాతోనే చెర్రి నట విశ్వరూపం చూపించారు. ఇక ఆర్ఆర్ఆర్ లో అయితే ఎమోషన్స్ అద్భుతంగా ఆవిష్కరించారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం హాలీవుడ్ లెవల్ లో రామ్ చరణ్ కి గ్రేట్ రెస్పెక్ట్ దొరుకుతుంది. తాజాగా ఆస్కార్ వేడుకలలో రామ్ చరణ్ భార్య ఉపాసనతో కలిసి పాల్గొన్న సంగతి తెలిసిందే. అందులో చెర్రి స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలబడ్డారు. ఇదిలా ఉంటే రామ్ చరణ్ లాస్ ఏంజిల్స్ ఆస్కార్ అవార్డుల థియేటర్స్ లో ప్రత్యేకంగా సందడి చేశారు. ఈ సందర్భంగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకునేతో రామ్ చరణ్ ఫోటోలకి ఫోజులు ఇవ్వడం విశేషం. ఇప్పుడు ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇదిలా ఉంటే నాటు నాటు పాటని రిప్రజెంట్ చేసే సమయంలో దీపికా పదుకునే స్టేజ్ మీద ఉద్వేగానికి గురి కావడం విశేషం. ఒక ఇండియన్ సినిమాని పరిచయం చేస్తూ ఉండటంతో పాటు నాటు నాటు పాటకి గ్లోబల్ ఇమేజ్ రావడంతో ఆడిటోరియంలో ఫుల్ సందడి ఏర్పడింది. ఈ సందర్భంగా దీపికా పదుకునే ఇండియా నుంచి ఆస్కార్ కి బెస్ట్ ఒరిజినల్ కేటగిరీలో నామినేట్ అయిన మొట్టమొదటి సాంగ్ అంటూ నాటు నాటు గురించి రిప్రజెంట్ చేసింది. ఇప్పుడు ఈ వీడియో కూడా వైరల్ అయ్యింది.

## ప్రమోషన్స్ షురూ చేసిన "విరూపాక్ష" టీమ్




టాలీవుడ్ యంగ్ హీరో సాయి ధరమ్ తేజ్ ప్రధాన పాత్రలో డైరెక్టర్ కార్తీక్ వర్మ దండు దర్శకత్వం లో తెరకెక్కుతున్న యాక్షన్ థ్రిల్లర్ విరూపాక్ష. శ్రీ వేంకటేశ్వర చిత్ర ఎల్ ఎల్ పీ మరియు సుకుమార్ రైటింగ్స్ లపై నిర్మిస్తున్న ఈ చిత్రం లో సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తుంది. ఈ చిత్రం కి సంబంధించిన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదల అయిన టీజర్ కి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఏప్రిల్ 21, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో విడుదల కాబోతున్న ఈ చిత్రం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం రిలీజ్ కు దగ్గర పడుతుండటం తో చిత్ర యూనిట్ ప్రమోషన్సస్ ను షురూ చేయడం జరిగింది. అక్షరాల వెనుక ఉన్న అంకెలు, ఆ అంకెలే కథకు ఆరంభం అంటూ సరికొత్త పోస్టర్ ను విడుదల చేసారు మేకర్స్. పజిల్ ను డీకోడ్ చేయండి అంటూ ఆడియెన్స్ కు టాస్క్ ఇచ్చారు మేకర్స్. మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్ ఆకట్టుకుంటుంది. ఈ చిత్రానికి అజనీష్ లోక్ నాథ్ సంగీతం అందిస్తున్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
— డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com